
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 21, ఫిబ్రవరి 2025 16 పేజీలు





# వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

**దక్షిణ తెలంగాణ పంపిణీ సంస్థ సీఎండి ముషారఫ్**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 20 గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి "వేసవి కార్యాచరణ ప్రణాళిక"



# మహిళలు ఆర్థిక స్వాలంబన దిశగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

2వ పేజీలో...

**భువనగిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మహిళల సంఘాలకు,రైతు రుణాలకు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం మినీ మీటింగ్ హాల్ లో బ్యాంకర్ల తో 2024 25 డిసెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హా జరైనారు. యువత, స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అట్టి రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని

# ముగిసిన పెద్దగట్టు జాతర



**సూర్యాపేటకు చేరిన మకర తోరణం**

**స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన పూజారులు**

**చివరి రోజు కూడా దైవ దర్శనం చేసుకున్న భక్తులు**

**హుండీలోని కానుకల లెక్కింపు**

2 లో..

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట) :** సూర్యాపేట జిల్లా దురాజ్పల్లిలో జరిగిన పెద్దగట్టు జాతర గురువారం ముగిసింది. ఈనెల 16న జాతర గంపల ప్రదక్షణతో ప్రారంభించారు. రోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 5వ రోజు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. లక్షలాదిమంది భక్తులు పెద్దగట్టుకు వచ్చి లింగమంతుల స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగింపు సందర్భంగా సూర్యాపేట యాదవ బజార్ నుండి పెద్దగట్టుకు తెచ్చిన మకర తోరణాన్ని తిరిగి స్వస్థలానికి చేర్చారు. దీంతో జాతర ముగిసిందని యాదవ పూజారులు పేర్కొన్నారు. నాలుగో రోజు నెలవారం సందర్భంగా చౌడమ్మ లింగమంతుల విగ్రహాలు ఉన్న దేవర పెట్టెను తీసుకొని మెంత బోయిన గొర్ల వంశీయులు సూర్యాపేట మండలం కేసారం వెళ్లారు. చివరి రోజు మకర తోరణాన్ని సూర్యాపేటకు చెందిన వల్లపు కోడి వంశస్థులు స్వామివారికి ధరింపజేసిన మకర తోరణాన్ని తిరిగి స్వస్థలానికి తరలించి జాతర ముగిసినట్టుగా పేర్కొన్నారు.


# అక్షయ పాత్రగా మారిన.. ఆర్ఎస్ఆర్

## రెవెన్యూ శాఖలో ఆగని అక్రమాల పర్వం

**భువనగిరి, ప్రభాతవార్త :** భూముల మార్పుల, చేర్పులకు తీసుకువచ్చిన ఆర్ఎస్ఆర్ విధానం రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది ఉద్యోగులకు అక్షయపాత్రగా మారింది. ఆర్ఎస్ఆర్‌లో పొందుపరిచిన లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకుంటూ నిలువు దోపిడికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తీసుకువచ్చిన భూ ప్రక్షాళన పాలసీలోని లొసుగులను ఆసరాగా తీసుకుని రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఆర్ఎస్ఆర్ పెంచిన విస్తీర్ణం పరిధిని తమకు ఆదాయ వనరులుగా కొంతమంది రెవెన్యూ సిబ్బంది తమకు అనుకూలంగా మార్చుకుంటున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వాస్తవంగా 1956లో రీ సర్వే సెటిల్‌మెంట్ రిజిష్టర్ ప్రకారం ఒక సర్వే నెంబర్‌లో ఎంత విస్తీర్ణం ఉందో కొలతల మేరకు సమగ్రమైన రికార్డులను పొందు పరిచారు. భూములు ఎప్పుడు మార్పులు, చేర్పులు జరిగినా ఈ విస్తీర్ణానికి లోబడే పట్టాల మార్పిడి కొనసాగుతూ వస్తుంది.

ఇదిలా ఉండగా ... క్షేత్రస్థాయిలోని భూ సమస్యలకు చెక్ పెట్టాలనే బృహత్కర లక్ష్యంతో 2017లో భూ ప్రక్షాళన పేరిట చేపట్టిన టీఎల్ఆర్ఎంఎస్ పోర్టల్‌లో భూముల వివరాలను పొందుపరచడంలో భారీ ఎత్తున తప్పులు దొర్లాయి. నవంబర్ 02, 2020న ధరణి పోర్టల్ తెరపైకి వచ్చినప్పటికి భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడమే కాకుండా ఆర్ఎస్ఆర్‌లో నెలకొన్నా విస్తీర్ణాన్ని సరిచేసే నాధుడే కరువయ్యారు.

**-కలెక్టర్ ఆదేశాలు బుట్టదాఖలు**
**-వీడని చిక్కుముడులు**
**-తొలగని భూ సమస్యలు**
**-నిలువు దోపిడికి గురవుతున్న అన్నదాతలు**



2 లో..

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



16వ పేజీలో..

## ముగిసిన పెద్దగట్టు జాతర

### (మొదటి పేజీ తరువాయి..)

హుండీలో వేసిన కానుకలను గురువారం ఉదయం నుండి లెక్కిస్తున్నారు. ఉండే ఆదాయం ఎంత వచ్చిందో తెలియాలంటే కొంత సమయం పట్టనుంది. లెక్కింపు కొనసాగుతుంది. అధికార యంత్రాంగం, పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేశారు. ఎక్కడ కూడా జాతీయ రహదారి 65 ట్రాఫిక్ జామ్ కాకుండా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. పెద్దగా దొంగతనాలు జరిగిన దాఖలాలు లేవు. పలువురు తప్పిపోగా వెంటనే గుర్తించి సంబంధించిన వారికి అప్పగించారు. జాతీయ రహదారిపై వాహనాలను మళ్ళించే విషయంలో కూడా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. మేరకు ఐజి సత్యనారాయణ ఎస్పి, పోలీస్ సిబ్బందిని అభినందించారు. పెద్దగట్టును సందర్శించిన ఐజి పోలీసులు నిర్వహిస్తున్న విధులను ప్రత్యేకంగా పరిశీలించి అభినందించిన సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎప్పటికప్పుడు జాతరను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు సలహాలు ఇస్తూ విజయవంతంగా జాతర ముగిసేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది షిఫ్టులవారీగా పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూశారు. సౌకర్యాలు కల్పించడంలో కూడా సూర్యాపేట మున్సిపల్ అధికారులు యంత్రాంగము సఫలీకృతమయ్యారు. ఐదు రోజులపాటు జాతర నిర్వహించగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. దీన్నిబట్టే అధికార యంత్రాంగము ఎంత పకడ్బందీగా విధులను నిర్వహించి జాతరను విజయవంతం చేసిందో అర్థమవుతుంది. గురువారం టిఎస్పిఎస్సి సభ్యురాలు పాల్వాయి రజిని కుమారి జాతరను సందర్శించి స్వామి వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చివరి రోజు జాతరకొచ్చిన భక్తులంతా ఇంటి ముఖం పట్టారు.

### విజయవంతంగా ముగిసిన పెద్దగట్టు జాతర అభినందనలు తెలిపిన కలెక్టర్

ఐదు రోజుల పాటు ఓ లిం గా.. ఓ లింగా.. నామస్మరణతో మార్మోగిన పెద్దగట్టుజాతర గురువారంతో విజయవంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రకటించారు ముగిసింది. చివ్వెంల మండలం దురాజ్ పల్లిలో కొలువైన శ్రీలింగమంతులస్వామి( పెద్దగట్టు) జాతరకు లక్షలాది మంది భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నాట్లు తెలిపారు. తెలంగాణలోనే రెండో అతిపెద్దదైన ఈ జాతర ఈ నెల 16వ తేదీన సూర్యాపేట మండలం కేసారం గ్రామం నుంచి దేవరపెట్టె, సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి మకర తోరణాన్ని పెద్దగట్టుకు తీసుకురావడంతో ప్రారంభమైన విషయం విదితమే. జాతరలో అత్యంత ముఖ్య ఘట్టమైన సౌడమ్మ తల్లికి బోనాల చెల్లింపు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. మంగళవారం చంద్రపట్నం, బుధవారం నెలవారం కార్యక్రమా లను చేపట్టారు. గురువారం మకర తోరణాన్ని సూర్యాపేటకు తరలించడంతో జాతర ముగిసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా అధికారులు, ఆలయ పాలకవర్గం సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేశారని తెలిపారు. జాతర విజయవంతం కావడంలో అన్ని శాఖలు సమ న్వయంగా పని చేశాయన్నారు. పోలీసు శాఖ అత్యాధునిక సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడంతో పాటు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణను విజయవంతం గా నిర్వహించిందని ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి ప్రజా రవాణాకు సమహకరించిందని తెలిపారు. వైద్యారోగ్యశాఖ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు



చేసి భక్తులకు సేవలందించిందని,.పారిశుద్ధ్య నిర్వహణలో మున్సిపల్ శాఖ, భక్తులకు తాగునీటికి ఇబ్బం దులు ఆర్ డబ్ల్యూఎస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సమన్వయంతో జాతర కవరేజీ నిర్వహించిందని జిల్లాలోని వివిధ పర్యాటక ప్రదేశాలపై ఫొటో ఎగ్జిబిషన్ ఆకట్టుకున్నాయన్నారు. జాతర విజయవంతంగా నిర్వహించడంలో అధికారులతో పాటు భక్తులు సహకరించారని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

### (మొదటి పేజీ తరువాయి..)

అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు. అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలన్నా రు.బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు . సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సి న బాధ్యత బ్యాంకులదేనని అన్నారు . జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాదిలో 614 .31 కోట్ల రుణ లక్ష్యానికి 523 .15 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, మెప్మా ఆధ్వర్యంలో 88 .14 కోట్ల రుణాలను మహిళకు అందచేయడం జరిగిందన్నా రు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని, పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని, వారి అభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తే బాగుం టుందో చెప్పాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని, దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జరిగే ఆర్థిక వారోత్స వాలు జరపవలసిందిగా ఆయన కోరారు .దీని ముఖ్య ఉద్దేశ్యం స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు వారి శ్రేయస్సు కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రంమములో జిల్లా కలెక్టర్ , నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ 202526 పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి ,లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య,నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్,ఈ డి ఎస్సి కార్పొరేషన్ శ్యామ్ సుందర్,జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు

## అక్షయపాత్రగా మారిన ఆర్ఎస్ఆర్

### (మొదటి పేజీ తరువాయి..)

విస్తీర్ణంలో ఉండాల్సి న భూమి కన్నా అధికంగా నమోదైన, అదే సర్వే నెంబర్‌లలో భూములకు సంబంధం లేని వ్యక్తుల పేరు మీద పట్టాల మార్పిడి చేస్తున్నా అధికారులు మాత్రం వాస్తవంగా సదరు సర్వే నెంబర్‌ను నమోదు కావాల్సి న వివరాలను పొందుపరచాలంటూ యేండ్ల తరబడి నుంచి అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు. అయినా నిర్దిష్టమైన కాలవ్యవధిలోపు ఆర్ఎస్ఆర్‌లో పొందు పరిచిన రికార్డులకు అదనంగా ఎక్కువమొత్తంలో నమోదైన భూముల వివరాలను తొలగించడానికి ప్రభుత్వం నుంచి ప్రత్యామ్నాయ మార్గాలు లేకుండా పోయాయి. గత ఆరేండ్లుగా సదరు భూముల్లో దర్జాగా పట్టాల మార్పిడి సాగుతూనే ఉంది. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లాలో 8,20,651 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి నప్పటికి ప్రస్తుతం 8,16,501 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను మాత్రమే ధరణి పోర్టల్‌లో దర్శనమిస్తున్నాయి. కాగా మరో 4,149 ఎకరాల భూ విస్తీర్ణానికి సంబంధించిన అర్హులైన రైతుల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేయడానికి అధికార యంత్రాంగం మొగ్గు చూపకపోతున్న తీరుపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూ సమస్యలకు చెక్ పెట్టాలనే మహోన్నత లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డిలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలోని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నా కొంతమంది రెవెన్యూ అధికారులు మాత్రం అవేమీ తమకు పట్టవన్న చందనంగా వ్యవహరిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. వివాదాస్పదంగా మారిన సర్వే నెంబర్‌ల సమస్యలను పరిష్కరిస్తామంటూ జిల్లా పరిధిలోని రెవెన్యూ శాఖలో పనిచేసే కొంతమంది అధికారులు అమాయక రైతుల అమాయకతత్వాన్ని ఆసరాగా చేసుకుని అడ్డగోలుగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తడంతో పాటు నేరుగా జిల్లా కలెక్టర్ దృష్టికి ఫిర్యాదులు వెళ్ళిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా ... రామన్నపేట మండలంలో 21 రెవెన్యూ గ్రామాలు ఉండగా ... వాటి పరిధిలో 54,339 ఎకరాల విస్తీర్ణం ఉండాల్సి ఉండగా... ప్రస్తుతం 54,089వేల విస్తీర్ణం ఆన్‌లైన్‌లో పొందుపరిచి ఉంది. ఈ మండలంలో 247 ఎకరాల విస్తీర్ణం వ్యత్యాసం ఉంది. ఇదే మండలంలోని నిధాన్‌పల్లి గ్రామంలో 1466 ఎకరాలు ఉండాల్సి ఉండగా, 1533 ఎకరాల విస్తీర్ణం నమోదు కావడంతో ఆర్ఎస్ఆర్‌లో 67 విస్తీర్ణం ఎక్కువ నమోదు అయ్యింది. అలాగే యాదగిరిగుట్ట మండలంలో సర్వే నెంబర్ 146లో 242.05 ఎకరాలు ఉండాల్సి ఉండగా ... ప్రస్తుతం ఆన్‌లైన్ రికార్డులో 244.18కుంటల భూమి నమోదైంది. అదనంగా 2.13 కుంటలు ఆర్ఎస్ఆర్ నమోదైంది. అలాగే జంగాలపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 255లో 8ఎకరాల 32కుంటలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్ రికార్డులో 12.4ఎకరాల భూమిని నమోదు చేయడంతో ఈ సర్వే నెంబర్‌లో 3.12 ఎకరాలు అదనంగా నమోదైంది. అడ్డగూడూరు మండలంలో వెల్ధేవి గ్రామంలో సర్వే నెం.273లో 5.22 ఎకరాల భూమికి 12.39ఎకరాలు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో అదనంగా 7.17 ఎకరాలు, అదే గ్రామంలో సర్వే నెంబర్ 405లో 7.10ఎకరాలు ఉండాల్సి ఉండగా 11.38 ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో అదనంగా 4.28 ఎకరాలు, రేపాక గ్రామంలో సర్వే నెంబర్ 128లో 5.39ఎకరాలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో మాత్రం 13.16 ఎకరాలు నమోదు చేయడంతో అదనంగా ఏడు ఎకరాల 17 కుంటలు, అడ్డగూడూరు గ్రామంలో సర్వే నెంబర్ 468లో 14.27 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 19.05ఎకరాలు నమోదు చేయడంతో అదనంగా 4.18 ఎకరాలు పెంచేశారు. ఆలేరు మండలంలో టంగుటూరు గ్రామంలో సర్వే నెంబర్ 39లో 11.04 ఎకరాలు ఉండాల్సి ఉండగా 13.13 ఎకరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో అదనంగా రెండు ఎకరాల 9 కుంటలు, శ్రీనివాసపురంలో సర్వే నెంబర్ 76లో 10 ఎకరాల 27 కుంటలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 13 ఎకరాల 37 కుంటలను నమోదు చేయడంతో అదనంగా మూడెకరాల 6 కుంటలు, కొలనుపాకలో సర్వే నెంబర్ 1995లో 2.17 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 7,12 కుంటలు నమోదు చేయడంతో నాలుగు ఎకరాల 35 కుంటలు, సర్వే నెంబర్ 415లో 16.12 ఎకరాలు ఉండాల్సి ఉండగా 22.29 ఎకరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో 6.17 ఎకరాలను అదనంగా నమోదు చేశారు. అలాగే కొల్లూరు గ్రామంలో సర్వే 15లో 5.19 ఎకరాలు ఉండాల్సి ఉండగా 10.34 ఎకరాలను నమోదు చేయడంతో ఏకంగా 5.15 ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులు పెంచేశారు. అదే గుండాల మండలంలో వంగాల గ్రామంలో సర్వే నెంబర్ 5లో ఎకరాం నాలుగు కుంటలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 5.34 ఎకరాలను నమోదు చేయడంతో అదనంగా 4.30 ఎకరాలను, సర్వే నెంబర్ 25లో 3.35 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 7.37 ఎకరాలను నమోదు చేయడంతో అదనంగా 4 ఎకరాలు, రామారం గ్రామంలో సర్వే నెంబర్ 135లో 17.23 ఎకరాలు ఉండాల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 25.23 ఎకరాల నమోదు చేయడంతో అదనంగా మరో 10 ఎకరాల భూమిని దర్జాగా రెవెన్యూ అధికారులు పెంచేశారు. రాజాపేట మండలంలో సింగారం గ్రామంలో 2317 ఎకరాల 19 కుంటలు ఉండాల్సి ఉండగా 2391 ఎకరాల భూమి విస్తీర్ణం ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో అదనంగా 74 ఎకరాలు, బొందుగుల గ్రామంలో 5845 ఎకరాలు ఉండా ల్సి ఉండగా ఆన్‌లైన్‌లో 5847 ఎకరాల విస్తీర్ణాన్ని నమోదు చేయడంతో అదనంగా రెండేకరాల 26 కుంటలు రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలో సర్వే 351లో భూములు ఎక్కడ ఉన్నాయో నిర్ధారణ చేయకుండానే అడ్డగోలుగా దొడ్డిదారిన పట్టాల మార్పిడి చేశారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ కాసులకు కక్కుర్తి పడి అమాయక ప్రజల నుంచి అందిన కాడికి దోచుకుంటూ గ్రామాల్లో వివాదాస్పదంగా పట్టాల మార్పిడి చేస్తున్న రెవెన్యూ అధికారులపై కొరడా ఝులిపిస్తే మరిన్ని అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

## వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

### (మొదటి పేజీ తరువాయి..)

పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, రాష్ట్ర స్థాయి అధికారులు జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత సంవత్స రం ఫిబ్రవరి 20 నాటికి నల్గొండ జిల్లాలో 66 సబ్ స్టేషన్ లపై ఓవర్ లోడ్ ఉండేదని ,ఈసారి ఒక్క సబ్ స్టేషన్ లో కూడా ఓవర్ లోడ్ లేదని, అయితే వారం రోజుల నుండి లోడ్ పెరుగుతున్నదని , గత సంవత్స రం ఫిబ్రవరి చివరి నాటికి జిల్లాలో 966 మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉండగా ,ఈసారి ఇప్పటికే 1000 మెగావాట్లు దాటిందని, అయినప్పటికీ ఎలాంటి ఓవర్ లోడ్ లేదని అన్నారు. విద్యుత్ అధికారులు, జిల్లా యంత్రాంగం సహకారంతో ఎలాంటి విద్యుత్తు ఇబ్బందులు లేకుండా గత సంవత్స రం మంచి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్స రం కూడా అలాగే పనిచేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ కి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్చి 15 నాటికి 1,000 మెగావాట్ల పైన విద్యుత్తు అవసరం ఉండే అవకాశం ఉందని, ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మార్చి 31 వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని, విద్యుత్ అధికారులు అనుమతి లేకుండా కార్య స్థానాన్ని విడిచి వెళ్ళవద్దని, ప్రతి సబ్ స్టేషన్ ,ప్రతి సి పి ఆర్ ,డి పి ఆర్ లను తనిఖీ చేయాలని, జిల్లాలో ఏ ఒక్క లైను, లేదా ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ కావడానికి వీలులేదని, లేదంటే సంబంధిత అధికారులు ,సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి సమస్య ఉన్న జిల్లా కలెక్టర్ లేదా తమ దృష్టికి తీసుకురావాలని, విద్యుత్ శాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, బడ్జెట్ కు ఎలాంటి సమస్య లేదని, లైన్లు ,ఫీడర్లు, సబ్స్టేషన్ అన్ని టికి సహకారం అందిస్తామన్నారు. నల్గొండ జిల్లాలో అన్ని అధునాతన సౌకర్యాలతో ఒక మోడల్ సబ్ స్టేషన్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. ప్రతి సబ్ స్టేషన్ డివిజన్ కు ఒక క్విక్ రెస్పాన్స్ టీం వాహనం చొప్పున నల్గొండ జిల్లాకు తొమ్మిది వాహనాలు మంజూరు చేయడం జరిగిందని, మార్చి 15 లోగా వీటిని అమల్లోకి తీసుకురావాలని ఆయన చెప్పారు. మున్సిపాలిటీలలో ఉన్న సబ్ స్టేషన్లు, లైన్లు, ఇతర పనులపై ఆయన అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన త్వరగా వాటిని పూర్తిచేయాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ జిల్లాలో వేసవిలో విద్యుత్ సమస్యను అధిగమించేందుకు ఇదివరకే విద్యుత్ అధికారులతో సమీక్షించడం జరిగిందని ,జిల్లాకు 9 క్విక్ రెస్పాన్స్ టీం వెహికల్లను ఇచ్చినందుకు ఆమె సీఎం డికి కృతజ్ఞతలు తెలిపారు. మోడల్ సబ్ స్టేషన్ కు స్థలాన్ని చూస్తామని, ఆటో చేంజ్ ఓవర్ ఏర్పాటు చేస్తామని, అన్ని ఏరియా ఆసుపత్రులకు విద్యుత్ సమస్య రాకుండా చూడాలని, ఎక్కడైనా సమస్య ఉంటే తమదృష్టికి తీసుకురావాలని విద్యుత్తు అధికారులతో కోరారు. అదన కలెక్టర్ జె.శ్రీనివాస్, విద్యుత్ శాఖ డైరెక్టర్ ఎం. నరసింహ, సి ఈ కమర్షియల్ బిక్షపతి, రూరల్ సి ఇ బాలకృష్ణ, జిల్లా ఎస్సీ ఏ. వెంకటేశ్వర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## జాగృతి పోలీస్ కళాబృందం కళాకారులచే ఆటపాట కార్యక్రమం

పెద్దవూర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం పెద్దవూర పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం పెద్దవూర జిల్లా పరిషత్ పాఠశాల నందు అవగాహన కార్యక్రమం మిషన్ త్రిబుల్ ఆర్ లో భాగంగా రోడ్ సేఫ్టీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రూల్స్ ట్రాఫిక్ నిబంధనలు, రెస్పాన్సిబులిటీస్ బాధ్యతల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది. మిషన్ పరివర్తన లో భాగంగా గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాల నిర్మూలన వాటి వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాల నియంత్రణ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కురాన్, యువతలో చైతన్యం నింపుటకు యువతేజం కార్యక్రమాలు, మానవ అక్రమ రవాణా నిర్మూలన, సోషల్ మీడియా, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు, చదువు యొక్క ప్రాముఖ్యత మొదలగు అంశాలపై జడ్.పి.హెచ్.ఎస్ పెద్దవూర నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దవూర పోలీస్ స్టేషన్ ఎస్ఐ గారు వీరబాబు పాల్గొని విద్యార్థినీ విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు సావాసాలకు దూరంగా ఉండాలని, చదువులో చురుకుదనంతో ముందుకు వెళుతూ ఎలాంటి అవసరానికైనా 100 నెంబర్ ద్వారా ఏ సమయంలోనైనా ఫోన్ చేయవచ్చు అన్నారు. విద్యార్థులు కేవలం విద్య



ఒకటే కాకుండా క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, సేవాభావాన్ని కలిగి ఉండాలని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చట్టాల గురించి తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పాఠశాల పిడి, జాగృతి పోలీస్ కళాబృందం కళాకారులుడి టి ఆర్ బి టీం నల్గొండ రాజు, పోలీస్ కళాబృందం ఎస్కే హుస్సేన్, ఎల్ చంద్రశేఖర్, పి సత్యం, కే మురళి, ఆటో డ్రైవర్లు, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నెట్ బాల్ నేషనల్ గేమ్స్ లో సిల్వర్ మెడల్ సాధించిన సెయింట్ జోసెఫ్ హై స్కూల్ క్రీడాకారులు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20



ఉత్తరాఖండ్ లో ఈనెల 3 వ తేదీ నుంచి 16వ తేదీ వరకు జరిగిన నెట్ బాల్ 38వ నేషనల్ గేమ్స్ (ఇండియన్ ఒలంపిక్స్) లో సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు అయినటువంటి జె సుప్లవి రాజ్, ఎస్కే రిజ్వానాలు తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్స్ సాధించారని నల్లగొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ కిరణ్ కుమార్ తెలిపారు, నేషనల్ గేమ్స్ ఇండియన్ ఒలంపిక్స్ లో మెడల్స్ సాధించిన విద్యార్థులను సెయింట్ జోసెఫ్ హై స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ లలిత సిస్టర్ మతీన పాఠశాల పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో జలాధివాసం

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:



శ్రీ స్వయంభు భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా రెండో రోజు స్వామివారి జలాధివాస కార్యక్రమం నంది వెలుగు శ్రీ బాలాజీ గురుకుల్, త్రిశతాదిక ప్రతిష్టాచార్యుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వితీయ కాలయాగ శాలార్చన, నిత్య హోమములు, ప్రతిష్టమూర్తులకు లక్షోద్ధారన, అష్టమూర్తిగా స్వప్నం, 108 కళశాలచే స్వామివారికి కలశాభిషేకం శోభయానంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేద పారాయణం, బింబశుద్ధి పురస్క ృత జలాధివాసం, పుణ్య వాహచనము, నిత్య విధులు, సోమనాథ పూజ, యాగి యాగేశ్వర పూజ, ఆదివాసాంగ హోమములు నీరాజన మంత్రపుష్కములు నిర్వహించారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, గౌరవాధ్యక్షులు కాకునూరి నారాయణ గౌడ్, పారిశ్రామిక వేత్త చిట్టిపోలు యాదగిరి, పేలపూడి బాలకృష్ణ, కార్యదర్శి వర్కాల సుధాకర్ రెడ్డి, కోశాధికారి రేపాల వెంకన్న, గౌని రాజా రమేష్ యాదవ్, కాకునూరి చిన్న నారాయణ, రామాంజిరెడ్డి, చెన్ను వెంకటనారాయణ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, నెర్మటి వెంకట్ రెడ్డి, వీరమల్ల శ్రీనివాస్, వీరమల్ల కృష్ణయ్య, కొమ్మనబోయిన చంద్రశేఖర్, సముద్రాల దామోదర్, రిమ్మలపూడి రామకృష్ణ, మిట్టపల్లి శ్రీనివాస్, బందిలి పెద్ద సైదులు, మంచుకొండ శ్రీనివాస్, మధు, భాస్కర్ రెడ్డి, పూజారులు రమణశర్మ, వెంకటాచార్యులు, గోవర్ధన రాఘవాచార్యులు, భీష్మాచారి, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ధ్యాన మందిర నిర్మాణానికి విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో ధ్యాన మందిర నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి స్థలాన్ని విరాళంగా ప్రకటించారు. నడిగూడెం గ్రామానికి చెందిన జల్లా శేషయ్య, గణేశ్వరరావు, కరుణాకర్ లు స్థలాన్ని విరాళంగా ప్రకటించినట్లు ధ్యాన మండలి సభ్యులు వెంకటరత్నం శ్రీనివాస్ తెలిపారు. దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి ధ్యాన మందిర నిర్మాణానికి విరాళము అందించాలని కోరారు.

## ఉదయ సముద్రం నీటిని సింహ భాగం ఎల్లారెడ్డిగూడ గ్రామానికి కేటాయించాలి

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 20



నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన రైతులు అధిక భాగం విలువైన భూమిని కోల్పోయారని, ఊరు చుట్టూ చెరువులు ఉన్నా కానీ ఆ చెరువులు నీళ్లు లేక ఎండిపోయి కబ్జాలకు గురవుతుందని, తక్షణమే ఉదయ సముద్రం నీటిని కాలువల ద్వారా ఆచెరువులను నింపి, గ్రామ ప్రజలను, రైతులను ఆదుకోవాలని, ఉదయ సముద్రంలోని అధిక భాగం నీటిని గ్రామానికి కేటాయించాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మండల అధ్యక్షులు శాంతి కుమార్, కోశాధికారి పాలే మహేష్, ఎల్లారెడ్డిగూడెం బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, సీనియర్ నాయకులు మేడి అశోక్, నారపాక రాజు, మేడి రామలింగయ్య, ఇంద్రకంటి లింగస్వామి, దండు ఎల్లయ్య, దండు ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిపంగి భూపాల్, రాజు, హరికృష్ణ, శశి, శ్రీను, శ్రీశైలం, శివ, నాగరాజు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:

అనుముల మండలం నాయుడుపాలెం క్యాంపుకు చెందిన టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శివకోటి వీరరాజు తండ్రి శివకోటి జగ్గారావు మృతి చెందడంతో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు యాదవ్, జలీల్, పున్నయ్య, చేగొండి కృష్ణ, మెగావత్ మాంగ్య, నాగేండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి రాంబాబు, కందుల



మధుసూదన్ రెడ్డి, మాంగ్య నాయక్, గ్రామస్తులు, యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు పులిచెర్ల విద్యార్థిని నిహారిక ఎంపిక

పెద్దవూర ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



పెద్దవూర మండలం పులిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ. తరగతి చదువుతున్న గుండాల నిహారిక ఈనెల 9వ తేదీన నాగార్జునసాగర్ బీసీ గురుకుల నందు జరిగిన సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ టీ భాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి కబడ్డీ పోటీలకు ఎంపికైనది. ఈనెల 20 నుండి 23 వరకు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు వికారాబాద్ జిల్లాలో జరుగు పోటీలలో నల్గొండ జిల్లా తరఫున పాల్గొంటున్నట్టుగా ఫిజికల్ డైరెక్టర్ మురళి తెలిపారు. గుండాల నిహారికను హెడ్మాస్టర్ సుదర్శన్ , ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థిని అభినందించినారు.

## ముత్తయ్యకు నివాళులు అర్పించిన బండ నరేందర్ రెడ్డి

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త ఫిబ్రవరి 20

నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామం ఆవాస గ్రామం సబ్బిడిగూడెం కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పొన్నెబోయిన ముత్తయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు నల్గొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా మాజీ గ్రంథాలయం చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, నార్కట్ పల్లి మండలం మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో నక్కలపల్లి గ్రామం మాజీ సర్పంచ్ ఈద మాధవి నర్సింహా, మాజీ ఎంపిటిసి కనుకు అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ గుత్తా కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ

గోవిందరావుపేట, ప్రభాతవార్త

పసర గ్రామపంచాయతీ పరిధిలో మెద్దుల గూడెం గ్రామానికి చెందిన మాడె జగ్గారావు రోడ్డు ప్రమాదంలో మృతి మాడె జగ్గారావు మృతి చెందగా బుధవారం నాడు బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి బృందం పరిశీలించి నివాళులర్పించి జరిగింది, ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అతి చిన్న వయసులో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు, పసర బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి రామచంద్రర్, వార్డు మెంబర్ కళ్యాణి, ఎండి అజీజ్, ఇరుప విజయ, గజ్జి ఏలేందర్, తదితరులు ఉన్నారు,

# ఉత్తమ్ దంపతులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు



*కోదాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*
కోదాడ బీసీ నాయకులను మోసం చేశారంటూ పొడుగు హుస్సేన్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పై కాంగ్రెస్ బీసీ నాయకులు అతనిపై ధ్వజమెత్తారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ కోదాడను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాల్లో కోదాడను అగ్రగామిగా నిలుపుట కొరకు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. అలాంటి వారిపై కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తే కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులమే వారికి తగిన బుద్ధి చెబుతామని అన్నారు. ఉత్తమ్ దంపతులపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సామాజిక కార్యకర్త పేరుతో జనాన్ని మోసం చేసేది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజవర్గాల్లో బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీలకు సమచిత స్థానం ఉందంటే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గార్ల చొరవ కాదా మన ప్రశ్నించారు. అన్ని కులాలను మతాలను వర్గాలను కలుపుకుంటూ అభివృద్ధి ఆశయంతో నియోజవర్గంలో శాంతియుతంగా ప్రజలు జీవిస్తుంటే కులాల పేరుతో విమర్శలు చేస్తే జనమే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు కందుల కోటేశ్వరావు, ఈదుల కృష్ణయ్య, ఒంటి పులి వెంకటేష్, పార సీతయ్య, కట్టెబోయిన శ్రీనివాస్ రావు, సుందరి వెంకటేశ్వర్లు, డేగ కొండయ్య, సైదిబాబు, పిండం వెంకటేశ్వర్లు, గుండెలు సూర్యనారాయణ, తిపిరి శెట్టి రాజు, డైరెక్టర్ సూర్యం, సత్యనారాయణ, షరీఫ్, నాగిరెడ్డి, కోటయ్య, ముత్తినేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ఉద్యోగుల సహకారం అభినందనీయం


*మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



ప్రభుత్వ ఉద్యోగులు కమిటీగా ఏర్పడి మాధవరం గ్రామ నివాసి నంద్యాల కోటిరెడ్డి ఐపీఎస్ చొరవతో గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను అభివృద్ధి పరిచేందుకు గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆర్థిక చేయూత నందించడం అభినందనీయమని ఎంఈఓ పి వెంకటేశ్వర్లు అన్నారు. పాఠశాలలో నూతన కంప్యూటర్ ,ఆటో సదుపాయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల రవాణా సౌకర్యం కొరకు ఒక ఆటోను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మండలంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు రావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందన్నారు. పాఠశాల ఆవరణలో ఎటువంటి ఆసాంఘీక కార్యకలాపాలు జరగకుండా విధ్యార్థుల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని రెండు సీసీటీవీ కామెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులకు ఆటో సౌకర్యం,2 సిసి కెమెరాలు ,కంప్యూటర్, ప్రింటర్ ఇతర అవసరాల కోసం గ్రామ ఉద్యోగస్తులు ప్రజలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు . హనుమంతరాజు, కోటిలింగం, లక్ష్మణ్, బాదేఅంజి, నర్ర సుధాకర్ రెడ్డి ముకుందాపురం ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున నర్రా ఎల్లారెడ్డి, పందిరి బ్రహ్మ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న ఉష్ణోగ్రతలు....
# పెరిగిన విద్యుత్ వాడకం

*నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*
రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఎండ వేడిమి తీవ్రమోతుంది. జిల్లావ్యాప్తంగా 35 నుంచి 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడం గమనించదగ్గ విషయం. వేసవి కాలము దాదాపు ప్రవేశించినట్లే. విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. మూలన ఉన్న కూలర్లు బయటకు తీస్తున్నారు. రాత్రి వేళల్లో చల్లగా ఉంటున్నప్పటికీ ఉదయాన్నే మంచు కురుస్తున్నప్పటికీ మధ్యాహ్న సమయంలో మాత్రం ఎండ దంచి కొడుతుంది. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరగడంతో చల్లని పానీయాలకు ఇప్పుడిప్పుడే డిమాండ్ పెరుగుతుంది. శీతల పానీయాలు తాగుతున్నారు. భూగర్భ నీటి మట్టం తగ్గుతుంది. ఇప్పటికే బావుల్లో చెరువుల్లో నీరు తగ్గుతుంది. మార్చి ఏప్రిల్ మాసాల్లో మరింత భూగర్భ నీటిమట్టం తగ్గే అవకాశాలు కని




పిస్తున్నాయి. దీంతో అధికారులు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈసారి ఎండలు తీవ్రంగా ఉంటా యని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అధికారులు ముందస్తుగా తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు. మహాశివరాత్రి తర్వాత మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉంది.

# ఆర్థిక సహాయం అందజేత

**మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు ఆరోగ్యానికి కావడంతో వైద్య సేవలకు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున వెంకటేశ్వర్లు కు రూ 5 వేల రూపాయల కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. సమాజ సేవలో భాగస్వాములు కావడంతో పాటు కుటుంబార్థిక స్థితిగతులు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీ నారాయణ, మొగిలిచర్ల నాగరాజు,సోమపంగు సూర్య తేజ, పాల్గొన్నారు.



# ముస్లింలకు పనివేళలో వెసులు
# బాటు పట్ల హర్షం

**మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం ఉద్యోగులకి పని సమయంలో వెసులు బాటు కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు షేక్ పాషా హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఉపవాస సమయంలో ప్రభుత్వ విధుల్లో సమయం వెసులుబాటు కల్పించ డంతో మతపరమైన ప్రార్థన చేసుకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు . ముస్లిం సోదరులు రంజాన్ పవిత్ర మాసాన్ని ప్రార్థనలతో ఉపవాస దీక్షలు చేపట్టాలన్నారు.




# ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం. ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** 202425 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 23న స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చింతలపాటి వాణి తెలిపారు. 520 మంది విద్యార్థులు పరీక్షా కేంద్రానికి కేటాయించినట్లు ఆమె పేర్కొన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగు తుందని తెలిపారు. గంట ముందుగా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తా మన్నారు. బాల్ పాయింట్ పెన్ను, హాల్ టికెట్ , పరీక్ష , ప్యా డు, తప్పనిసరిగా తీసుకొని పరీక్షకు హాజరు కావాలన్నారు. ఓఎం ఆర్ పద్ధతిలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు డెస్క్ బెంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ లెక్చరర్ల ప్రచారం

**నడిగూడెం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్స్ లో భాగంగా లెక్చరర్లు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ముందస్తు ప్రచారానికి తెర లేపారు. విద్యార్థుల సంఖ్య తగ్గు తుండడంతో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ఈ క్రమం లోనే ప్రభుత్వము, విద్యాశాఖ ఉన్నతాధికారులు కళాశాలలను కాపాడు కోవాలని ఉద్దేశంతో కళాశాలలను బలోపేతం చేయాలని లక్ష్యంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ముందస్తు ప్రచారానికి లెక్చరర్లు శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అంతా రెగ్యులర్ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కళాశాలలో స్ట్రెంత్ లేకపోతే ఫలితం ఉండదని దూర దృష్టితో అధికారులు ముందస్తు ప్రచార నిర్ణయం తీసుకున్నారు. కరపత్రాల ప్రచారం చేపట్టారు. కరపత్రాల్లో కళాశాలలో అమలు చేస్తున్న కోర్సులు గత విద్యా సంవత్సరం సాధించిన ఫలితాలు సౌకర్యాలు విద్యా బోధన చేసే లెక్చరర్ల వివరాలను కరపత్రాల్లో ప్రచురించి ప్రచారం నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలల లెక్చరల ప్రచారం కొనసాగు తుంది. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం డిగ్రీ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్స్ చేర్పించే పనిలో ఇప్పటి నుంచే నిమగ్నమయ్యారు.

# మహా ధర్నాకు తరలివెళ్లిన
# న్యూడెమోక్రసీ నాయకులు

**మునగాల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా కు మునగాల మండలం కొక్కిరేణి గ్రామం నుంచి సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం ఎల్)న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదిహేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్టిసిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య, పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, దరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి

<u>*అడ్డగూడూరు, ఫిబ్రవరి 20 ప్రభాత వార్త:*</u>

అభివృద్ధిలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. చౌళ్ళరామారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమ్మనగోటి జోజి మండల అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే మందుల సామేలు గురువారం తన స్వగ్రామం ధర్మారంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత అధ్యక్షుడిగా పనిచేసిన లింగయ్య జైలుకు వెళ్లడం బాధాకరమని అన్నారు. నూతనంగా ఎన్నికైన జోజీ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రానున్న స్థానిక సంస్థల్లో పార్టీ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి,




నాయకులు ఇటికల చిరంజీవి, పాశం సత్యనారాయణ, బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, బాలెంల సైదులు, బొమ్మగానీ అంజమ్మ లక్మయ్య, సోమనారాయన, పూర్ణచందర్, సమ్మయ్య, పరశురాములు, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి... పేదలకు పెన్నిధి

### ఎల్‌ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

<u>*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*</u>



మండలంలోని జైనపల్లి గ్రామానికి చెందిన జింక మనోజ్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా వారి కుటుంబ సభ్యులకు గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఏడు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం సహాయనిధి పేదల పాలిటి పెన్నిధి అని అన్నారు. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స నిమిత్తం అందిస్తున్న నిధులను సద్వినియం చేసుకోవాలని అన్నారు. పార్టీలకతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్, మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి, నాయకులు నక్కిర్త రామచందర్, సోం ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఓటీఎస్‌ను వినియోగించుకోవాలి

<u>*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*</u>



మొండి బాకీల పరిష్కారానికి రుణ గ్రహీతలకు వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యాంకు రుణాలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న రైతులకు వన్‌టైం సెటిల్‌మెంట్(ఓటీఎస్) సువ ర్ణావకాశమని, దీనిని రైతులు సకాలంలో వినియోగించుకోవాలని అన్నారు. రైతులు బ్యాంకు నందు పంట రుణాలు తీసుకొని పెట్టుబడులు పెరిగి సరైన మద్దతు ధర లేక రుణాలు చెల్లించకపోవడం గాని, దిగుబడు తగ్గి నష్టపోయిన గాని, మరణించడం వల్ల గాని, వర్షాబావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు బ్యాంకులో మొండి బాకీల పరిష్కారానికి రుణ గ్రహీతలకు గణనీయంగా పరిగణించి వన్ టైం సెటిల్‌మెంట్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

<u>*ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*</u>

మండలంలోని పల్లెర్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు టీచర్లుగా, కలెక్టర్, డీఈవో, ఎంఈఓ, హెచ్ఎం, ఎమ్మెల్యే, సర్పంచ్ గా విద్యార్థులు వివిధ రకాల హోదాలో ఒక్క రోజు అధికారులుగా పలు రకాల వేషధారణలు వేసుకొని వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మేమోంటో లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్ కుమార్, వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు ప్రముఖులను ఆహ్వానించిన దేవస్థాన కమిటీ సభ్యులు

<u>*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*</u>



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో జరిగే బ్రహ్మోత్సవాలకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో గురువారం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లను బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంధి గారి బస్వయ్య, ఆల్వ గోపాల్ రెడ్డి, ఆలేటి బలరాం, వంట శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగొని భాస్కర్ గౌడ్, రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.


# ఆర్థిక సహాయం అందజేసిన జాంబవ మహాసేన

<u>*రామన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*</u>

మండలంలోని నీర్నెంల గ్రామానికి చెందిన నోముల స్వామి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు సమాచారం తెలుసుకున్న జాంబవ మహాసేన ఆధ్వర్యంలో పోగుచేసిన 13,100 రూపాయలను గురువారం మహా సేన నాయకులు నోముల నర్సయ్య నోముల యాదగిరి బాధిత కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు గ్రామంలో నోముల సుదర్శన్ చిప్పలపల్లి రవీందర్ నోముల మల్లేష్ నోముల స్వామి ముత్యాల శివ దోమల శ్రీరాములు ప్రతాప్ చిప్పలపల్లి లక్ష్మయ్య చిప్పలపల్లి రామచంద్రం నోముల నరసింహా నోముల లింగయ్య నోముల విష్ణు నోముల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు



## భువనగిరి వార్త



# పల్లె దవాఖాన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

<u>*రామన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*</u>



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని పంచాయితీ రాజ్ డిప్యూటీ శ్రీనివాస్ ఇంజనీర్ అన్నారు. మండల కేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద 20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దవాఖాన బిల్డింగ్ పనులను అయన ఏఇ గాలయ్యతో కలిసి గురువారం పరిశీలించారు. బిల్డింగ్ స్లాబ్ కు నామ్స్ ప్రకారం ఐరెన్, సిమెంట్, నాణ్యమైన ఇసుకను తప్పక వాడాలని లేని పక్షంలో బిల్లులు మంజూరు చేయమని హెచ్చరించారు. ఇసుకలో నాణ్యత లేదని సమాచారం రావడంతో పనులను పరిశీలిస్తున్నట్లు, స్లాబ్ వేసే ముందు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# యువత క్రీడల్లో రాణించాలిఎమ్మెల్యే వేముల వీరేశం

<u>*రామన్నపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*</u>

యువత క్రీడల్లో రాణించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో



నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గోదాసు పృథ్వీరాజ్, ఎండి అక్రమ్, చుక్క శ్రవణ్, పల్లపు రాములు, లింగారెడ్డి, దామోదర రెడ్డి, అక్కెనపల్లి నగేష్, బండ అంజిరెడ్డి, రేఖ సైదులు, నక్క ప్రవీణ్, గట్టు కృష్ణ, వంగాల గోపాల్, ఉపేందర్, పబ్బు వెంకటేష్, నక్క మల్లయ్య, రేఖ వెంకన్న, కన్నెబోయిన రవీందర్, తదితరులు

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

<u>*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*</u>



:పట్టణ కేంద్రంలోని నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ, కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈనెల 22 శనివారం నిర్వహించబ కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ విద్యార్వతలు టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, బిటెక్, ఐటిఐ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాము అని అన్నారు. దీనికిగాను ధ్రువపత్రాలు (జిరాక్స్) ఎస్ఎస్సి మెమో, ఇంటర్ మెమో, బిటెక్ మెమో, పిజి మెమో, ఐటిఐ మెమో రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్ తోపాటు రెజ్యూమ్ తీసుకు రావాలని ఇందులో ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ కు సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నట్లు తెలిపారు. సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్ 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ 9948556767, యాకుబ్ బాబా 8247825208, శ్రావణ్ రెడ్డి 9948607537 కాల్ చేసి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొగలరని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

...జెర్రిపోతుల ధనుంజయ

*చండూరు,20ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ అన్నారు.గురువారం చండూరు మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో మోడీ ప్రభుత్వం ప్రజల మౌలిక అవసరాలకు కేటాయింపులు తగ్గించి సంపన్నులకు రాయితీ పెంచిందని ,సామాన్య ప్రజలకు తీరని ద్రోహం చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సంపన్నులపై కార్పోరేట్ పన్ను విధించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర హామీ కల్పించాలని, బీమా రంగంలో 100శాతం ఎఫ్‌డిని ఉపసంహరించాలన్నారు. విద్య, ఆరోగ్యం రంగాలకు జిపిడిలో 3శాతం ,ఉపాధిహామీ పథకానికి 50శాతం కేటా యించాలని ,ఉపాధి హామీని పట్టణాలకు వర్తింప చేయాలని,ప్రజా పంపిణి వ్యవస్థ బలోపేతం తదితర వాటిని నెరవేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర బడ్జెట్ ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని ,వెంటనే



పార్లమెంటులో ఫైనాన్స్ బిల్లు ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మొగుదాల వెంకటేశం, చేతి వృత్తుదారుల సంఘం నాయకులు చిట్టిమల్ల లింగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు,నల్లగంటి లింగ స్వామి, గండూరు వెంకన్న, చినరాజు, కృష్ణయ్య, రమేష్, వెంకన్న, అన్నెపర్తి ఎల్లమ్మ, బక్కమ్మ, చంద్రమ్మ, అలివేలు, కలమ్మ, రేణుక, ముత్తమ్మ, రైతు సంఘం నాయకులు కొత్తపల్లి నరసింహ, వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఐసి ఉద్యోగుల ఒక గంట సమ్మె

*దేవరకొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*




భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు దేవరకొండ పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసు ప్రాంగణం లో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మధ్యాహ్నం భోజన సమయానికి ముందు ఒక గంట సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐసీఈయూ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.బి నరేందర్, ఐ లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ సమ్మె ప్రధాన డిమాండ్లుగా 3 మరియు 4వ తరగతి ఉద్యోగుల నియామకాలను వెంటనే చేపట్టాలని, అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థ విధానాలకు అనుగుణంగా ఎల్ఐసి లో అతిపెద్ద ఉద్యోగ సంస్థ అయిన ఏఐఈఏకు గుర్తింపు నివ్వాలని, 1996లో నోటిఫికేషన్ ద్వారా రిక్రూట్మెంట్ అయిన వారందరికీ పాత పెన్షన్ స్కీం వర్తింపజేయాలని ఎంవో జీవో 57 అమలు చేయాలని ఈ సమ్మెలో పాల్గొంటున్నామన్నారు.




ముఖ్యంగా భారతదేశ వ్యాప్తంగా నిరుద్యోగ సంస్థ విపరీతంగా పెరుగుతున్న సందర్భంలో ఎల్ఐసి లో 3 మరియు 4 తరగతి ఉద్యోగులు 1997లో 57,441 ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య ప్రస్తుతం 42,632 కు పడిపోయింది. అంటే దాదాపు ఏడేళ్లలో 15 వేలకు పైగా ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని తెలియజేశారు. భారతీయ జీవిత బీమా సంస్థ దేశ ప్రగతికి ఎంతో తోడ్పాటు అందిస్తుందని, అటువంటి ప్రభుత్వ రంగ సంస్థను నిర్వీర్యం చేసే చర్యలను ప్రభుత్వం విడనాడాలని తెలియజేశారు. ఈ సమ్మెకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఎస్ రాము చౌహన్ గారు తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. అదేవిధంగా సిఐటిఈ నాయకులు కే పర్వత రెడ్డి, లియాఫీ నాయకులు నిరంజన్ గౌడ్ తమ సంఘీభావాన్ని ప్రక టించారు. ఈ కార్యక్రమంలో ఐసిఈయు దేవరకొండ బ్రాంచ్ నాయకులు చిలుకూరి పరమేశం, వల్లంల శ్రీనివాస్, జే.ఆంజనేయులు, గుండగోని శ్రీనివాస్, వింజమూరి శ్రీనివాస్, యన్.రామకృష్ణ, గుణగంటి శేఖర్, డి.విజయ్ కుమార్ గౌడ్, పి.సంధ్యారాణి, విశ్రాంత ఉద్యోగి రామరాజు, ఫహీమ్, సతీష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి రికవరీ లక్ష్యాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవు

**- సిబ్బంది పనితీరు మెరుగుపర్చుకోవాలి**

**- నిర్దేశించుకున్న లక్ష్యాలు నెరవేర్చాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్త్రీనిధి రికవరీలో లక్ష్యాలపై సిబ్బంది అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశం హాల్‌లో గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధిశాఖ అధికారి ఆధ్వర్యంలో స్త్రీనిధి, మహిళాశక్తి, ఇందిరమ్మ క్యాంటిన్, బ్యాంక్ లింకేజి తదితర అంశాలపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.ముందుగా స్త్రీనిధి కార్యకలాపాలపై సమీక్షిస్తూ రికవరీ లక్ష్యాలపై అశ్రద్ధ వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డిపిఎం, ఎపిఎమ్, సిసిలతో కలెక్టర్ సమీక్షిస్తూ కాలయాపన తగదన్నారు.రికవరీలపై పట్టుసాధించాలని నిరంతరం సమీక్షిస్తూ కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప సాధ్యం కాదని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు.మహిళాశక్తి పథకం ఎంపిక, ప్రగతిపై కలెక్టర్ సమీక్షిస్తూ పథకం విస్తృత పరచాలని, లబ్ధిదారులు ఎంపిక వేగవంతంగా ఉండాలని, మార్చి నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు.ఇంటి నిర్మాణం కొరకు చేపడుతున్న ఇటుకల తయారీ యూనిట్‌పై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఇటుకల తయారీ యూనిట్ ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.ఈ పథకానికి లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించి ఎంపిక చేయాలన్నారు.బ్రిక్ యూనిట్ స్థాపనకు లబ్ధిదారులను సందర్శింప చేయాలన్నారు. యూనిట్‌పై పూర్తి అవగాహనా వచ్చిన తర్వాతనే బ్రిక్‌యూనిట్ మంజూరు చేయాలన్నారు.ఇందిరా మహిళా క్యాంటీన్ లలో నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీమండలానికి ఒక మహిళా క్యాంటిన్ తప్పని సరిగా ఏర్పాటు చేయించాలన్నారు.సోలార్ యూనిట్లు రఘునాథపల్లి, పాలకుర్తిలలో ప్రారంభించెందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజిలో లక్ష్యాలు సాధించాలన్నారు. వెనుకబడిన మండలాలపై దృష్టిపెట్టాలని అధికారులకు తెలిపారు.ఈ సమీక్షసమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత ఉపాధి హామీ పథకం అదనపు పిడి చంద్రశేఖర్, డిపిఎంలు ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.






# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి**



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, పిల్లలకు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి అన్నారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా కేంద్రంలోని పలు రికార్డులను, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న ఆరోగ్య లక్ష్మీపథకం అమలు తీరును, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, వసతులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న ప్రీ స్కూల్ కార్యకలాపాలను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో మునుగోడు ప్రాజెక్ట్ సీడీపీవో లావణ్య కునారి, ఏసీడీపీవో వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు సుజత, గీత, ఆయాలు మమత, సత్యవతి తదితరులు ఉన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్ట్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*



రాత్రి సమయాల్లో ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ వి.దామోదర్ రెడ్డి తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ వి.దామోదర్ రెడ్డి నిందితుడి అరెస్ట్‌ను చూపారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ జనగామ మండలం మరిగడి గ్రామం కోటగుట్ట తండాకు చెందిన బానోతు కిరణ్ (35) ప్రస్తుతం జనగామపట్టణంలోని వీవర్స్‌కాలనీలో నివాసం ఉంటూ జనగామలోని గ్రెయిన్ మార్కెట్ యార్డులో హమాలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడని, హమాలీ పనిద్వారా వచ్చే డబ్బులు కుటుంబ పోషణకు, అలాగే మద్యానికి అలవాటుపడి జల్సాలకు బానిసై ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనం చేయాలని నిశ్చయించుకున్నట్లు తెలిపాడన్నారు. ఈక్రమంలోనే ఈనెల 18వ తేదీన రాత్రి ఓల్డ్‌బీట్ బజార్ ఏరియాలో ఓ రేకుల ఇంటికి తాళంవేసి ఉండగా అదనుగా భావించి ఆ ఇంటికి ఉన్న సిమెంట్ వెంటిలేటర్‌ను పగులగొట్టి ఇంట్లోకి దూరి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. గురువారం జనగామ పట్టణంలోని నెహ్రూపార్కువద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని చూసి పారిపోతుండగా పట్టుకొని విచారించగా ఈనెల 18వ తేదీన చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. కాగా, దొంగతనం జరిగిన విషయమై కేసునమోదైన 24గంటల్లోనే జనగామ పోలీసులు నిందితుడిని పట్టుకున్నట్లు, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి, ఎస్ఐ భరత్, కానిస్టేబుళ్లు జి.రమేష్, పులి అరవింద్, సురేష్‌లను డీసీపీ అభినందించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ వందకు కాల్‌చేయాలని, అలాగే రాత్రి 11గంటలు దాటిన తరువాత అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దన్నారు. ఎవరైనా ఊరికి వెళ్లితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిధంగా ప్రతీ వాహనదారులు అందరూ వాహనాలకు తప్పనిసరిగా నెంబర్‌ప్లేట్స్ కలిగి ఉండాలని సూచించారు.

# ఛలో హైదరాబాద్ తరలివెళ్లిన న్యూడెమోక్రసీ నాయకులు

సి.పి.ఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి నకిరేకల్ పట్టణం నుండి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు ఈసందర్భంగా సీ.పీ.ఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అ ఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి లు మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతినెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సం,, రానికి పదియెను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు.రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్.టి.సి ని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్,మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బొమ్మిడి నగేష్, గజ్జి రవి, బి.వి చారి, మామిడోజు వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య, బీరెడ్డి సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,సిలువేరు జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా థార్ గ్యాంగ్ ప్రధాన నిందితుని అరెస్టు

## థార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్

## 100శాతం రికవరీ చేసిన నల్గొండ జిల్లా పోలీస్




*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20*

దేశ వ్యాప్తంగా పలు దొంగతనాల కేసులలో నిందితునిగా ఉన్న ప్రదాన నిందితుడు అరెస్టు, మరో ముగ్గురు పరారీ.ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు ఉండగా పోలీసులు ఎంతో చాకచక్యంతో అరెస్టు చేశారు.నిందితుడు అష్రఫ్ వద్ద నుండి 25 లక్షల నగదు మరియు కారు నంబర్ ఎంపి09డియు9680 గల కారును స్వాధీనం చేసుకున్నారు. (మొత్తం విలువ రూ. 35,00000/).గత కొద్ది రోజుల క్రితం నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి 25 లక్షల రూపాయలు దొంగలించి పారిపోయిన ధార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ నునల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఈ నెల 9న చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మోరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు,ఇట్టి బస్ నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హోటల్ వద్ద ఉదయం 9 గంటలకి అల్పాహారాం కొరకు ఆపగా, కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ నార్కట్ పల్లి నాగరాజు ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హోటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది.ఈ సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటో లని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫొటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీస్లు గుర్తించి,సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి యస్.ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, సత్యనారాయణలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి గురువారం నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా.. నిందితుల వివరాలు.. 1.మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని షేక్ తండ్రి హాజీ రోషన్ ఖాన్, వయస్సు 42 సంవత్సరాలు, కులం ముస్లిం, వృతి వ్యవసాయం/కూలీ, నివాసం రాళ్లమండల్ బీ/న్ల కేద్వా జాగీర్, మన్వర్ తాలూకా, బార్ డిస్ట్రిక్ట్, మధ్యప్రదేశ్ రాష్ట్రం. 2 లైబ్ ఖాన్ తండ్రి సిరాజ్ (పరారీలో) 3.అక్రమ్ ఖాన్ తండ్రి జుమ్మ (పరారీలో) 4.మహబుబ్ ఖాన్ తండ్రి శంశేరు (పరారీలో) పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపా దించాలని దొంగతనాలు చేయడం మొదలు పెట్టి ఇలా స్వంత రాష్ట్రం లో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. స్వంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తూ పోలీసులు ప్రతిసారి పట్టుబడి చేసి జైల్ కు పంపుతుండటం తో అక్కడ కాకుండా వేరే రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరు అని నిర్ణయించు కున్నారు. ఇట్టి దొంగతనాలలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హోటల్స్ దగ్గర ఆగి అక్కడికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమనిస్తూ బస్ లోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్ దిగగానే బస్సులోకి వెక్కి తనికి చేసి దొంగతనలు చేస్తారు.నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో హైవే పక్కన ఉన్న పూజిత హోటల్ వద్దకు ఉదయం 9.00 గంటల సమయం లో ప్రైవేట్ ట్రావెల్ బస్ రాగా అట్టి బస్ లోని ప్రయాణికులు తమ లగేజ్ ను బస్ లోనే ఉంచి టిఫిన్ కోసం బస్ దిగడం గమనించి,బస్ లో ఉన్న బ్యాగ్ లను తనిఖీ చేయగా అందులో డబ్బులు ఉండడం గమనించి వెంటనే అట్టి బ్యాగ్ లోని డబ్బును వీరి బ్యాగ్ లో వేసుకొని దిగి కారులో హైద్రాబాద్ మీదిగా మధ్య ప్రదేశ్ లో వారి స్వగ్రామాని వెళ్ళగా ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి వెళ్లి అక్కడి పోలీస్ అధికారుల సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని నేడు వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది. గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) మరియు ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్‌లో దొంగతనానికి సంబంధించిన నేరాలు మరియు మనవార్ పోలీస్ స్టేషన్‌లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి.సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసులు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ కె.నాగరాజు,యస్.ఐలు డి.క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి,సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి,రబ్బాని,పుష్పగిరి,కానిస్టేబుల్ సత్యనారాయణలను జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అభినందిచి రివార్డ్ ప్రకటించారు.

# ఎంజీయూ పీజీ రెండవ సెమిస్టర్ ఆల్మోనాయాక్ విడుదల

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పీజీ రెండవ సెమిస్టర్ ఆల్మోనాక్ రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.మార్చ్ 13,2025న తరగతులను ప్రారంభించి ఆగస్టు 6, 2025 నుండి పరీక్షలు నిర్వహించనున్నారు.




# ముత్యాలమ్మ గుడికి 35 వేల రూపాయలు విరాళం

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 20*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెం 7 వ వార్డ్ పరిధి ప్రజలు తేది 21 శుక్రవారం నాడు నూతన ముత్యాలమ్మ దేవాలయం నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలకు కీ, శే, కొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ అయిన 7 వ వార్డ్ కౌన్సిలర్ కొండ శ్రీను గౌడ్ గారి ఆర్థిక సహకారం తో 35000 ముప్పై ఐదు వేల రూపాయలు విరాళం ను ఈ రోజు దేవాలయం ప్రాంగణం నందు దేవాలయ ప్రతినిధులకు అందించిన కొండ జానయ్య గౌడ్ అధ్యక్షులు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం నకిరేకల్ ఈ కార్యక్రమంలో భూపతి వెంకట్ నారాయణ గౌడ్, చల్లోజు శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్ గౌడ్, వరకుప్పల రాములు, మట్టిపెల్లి కృష్ణయ్య, వరికుప్పల నరసింహ, భూపతి వీరయ్య గౌడ్, కడారీ యాదయ్య , చౌగోని వీరస్వామి గౌడ్, తాడూరి శేఖర్ గంధం గిరి తదితరులు పాల్గొన్నారు.

# కమలమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి



**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20** నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమ్మనబోల్ మాజీ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రెంరెడ్డి మాతృమూర్తి సామ కమలమ్మ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమల వేసి నివాళులర్పించారు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య.

# ఈనెల 22న తెవ్యకాసం జిల్లాస్థాయి శిక్షణ తరగతులు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (తెవ్యకాసం) ఆధ్వర్యంలో ఈనెల 22న నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో ఆసంఘం జిల్లాస్థాయి (శిక్షణ తరగతులు) వర్క్ షాప్ ను నిర్వహించనున్నట్లు ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కత్తుల లింగస్వామి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి తదుపరి ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య హాజరుకానున్నారని జిల్లా, మండల కమిటీ సభ్యులు, ఉపాధిహామీ మేట్లు, బాధ్యులు విధిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో తనిఖీలను తీవ్రతరం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 20*





ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, మైనింగ్ ,ఇరిగేషన్ ,పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్లో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా జరగకుండా ఎంపీడీవో, తహసిల్దార్ ,పోలీస్, మైనింగ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని, ఇందుకు పోలీసు సహకారం కావాలని జిల్లా ఎస్పీతో కోరారు. ప్రతి కొత్త రీచ్ ను ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించాలని చెప్పారు. నది లోతట్టు ప్రాంతంలో ఇసుక తవ్వడానికి వీలులేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఇసుక అక్రమ రవాణాను గట్టిగా అరికట్టాలని, ఇందుకు సంబంధం ఉన్న ప్రతి శాఖ అధికారి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని ,అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలని ,ఈ విషయంలో ఎంపీడీవోలు తహసిల్దార్లు పూర్తి కఠినంగా ఉండాలని, అలాగే గృహ నిర్మాణ శాఖ పీడీ సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శాంక్షన్ మంజూరు పత్రం ఇస్తేనే ఇసుక ఇవ్వాలని పునరుద్ఘాటించారు. ఇసుకకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండవద్దని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇసుక పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే స్పందించాలని తెలిపారు. అనుమతించిన ఇసుక రీచ్ ల వద్ద, ముఖ్యంగా లోడింగ్ పాయింట్ల వద్ద సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తవ్వేందుకు అనుమతి ఉంటుందని, సాయంత్రం 5 దాటిన తర్వాత ఎవరైనా లోడింగ్ పాయింట్ల వద్ద ఇసుకను తవ్వినట్లయితే కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకుగాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు. ఎక్కడ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఏసీపీ మోనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగామని ,ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచులను తక్షణమే సందర్శించి వివరాలు ఇవ్వాలని, రిజర్వాయర్ల నుండి ఇసుకను తీసుకు వెళ్లినప్పుడు అలాగే ఇసుక డంప్ చేసే ప్రాంతం వద్ద రిజిస్టర్లను నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చు అని అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు. డిఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు .

# సీఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటా

**అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 20** గురువారం అయన తన ఛాంబర్ లో సీఎంఆర్ ,బ్యాంకు గ్యారంటీ తదితర విషయాలపై పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.2023 24 రబికి సంబంధించి ఇంకా కొంతమంది రైస్ మిల్లర్లు 9000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించాల్సి ఉందని, మార్చి 10 లోగా ఎట్టి పరిస్థితులలో సీఎంఆర్ ను చెల్లించాలని ,లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పలుమార్లు సీఎంఆర్ విషయంలో హెచ్చరించినప్పటికి సీఎంఆర్ చెల్లించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ చెల్లించేలా పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దారులు సంబంధించిన రైస్ మిల్లులోనే ఉండి సిఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకు గ్యారంటీల పై సమీక్షిస్తూ రైస్ మిల్లుల సంఘం ఇదివరకే ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు గ్యారంటీని వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రానున్న సీజన్ సిఎంఆర్ కు సంసిద్ధం కావాలని ఆయన తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిసిఓ పత్యా నాయక్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

# గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలి

**ఎంపీడీవో తహసిల్దార్ లను ఆదేశించి న జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 20** గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగు తుందన్నారు. పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని , రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొం దించాలని చెప్పారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతానికి కార్యాచరణ ప్రణాళికను అధ్యయనం చేయడం జరిగిందని, మిషన్ భగీరథ గ్రిడ్ లో అలాగే నీటి సరఫరా లో ఎలాంటి సమస్యలు లేవని, అలాగే అంతర్గత సరఫరా లో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందని, ఎక్కడైనా హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. తాగు నీటి ట్యాంకు లను, ఓహెచ్ఎస ఆర్లను శుభ్రం చేయించా లని, ఎప్పటి కప్పుడు క్లోరినేషన్ చేయించా లని తాగునీటి ట్యాంకులపై తప్పని సరిగా మూతలు ఉంచాలని తెలిపారు. మిషన్ భగీరథ ఈ ఈ వంశీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న ప్లాన్ ఏ, బి, సి కార్యక్రమాలపై వివరించారు. నూటికి నూరు శాతం మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యే చోట గ్రామపంచాయతీ మోటార్లను వాడవద్దని తెలిపారు. ప్లాన్ సి కింద ఎక్కడ తాగునీటి ఓనర్లు లేని చోట మాత్రమే వ్యవసాయ బోర్లు లీజుకు టీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామాలలో తాగు నీటి ట్యాంకులు, పథకాలు ,పైపులైన్లు లీకేజీ వంటి ఉంటే తక్షణమే గుర్తించాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సన్నాహక సదస్సు

**నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20** నల్గొండ జిల్లా పరిధిలో ఉండే రెడ్ రిబ్బన్ క్లబ్ కళాశాలల జిల్లా స్థాయి లో ఎయిడ్స్అవగాహన సదస్సు నిర్వహించడానికి సన్నాహక సదస్సు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారుల సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈనెల 24 25 తేదీలలో నిర్వహించే రెడ్ రిబ్బన్ క్లబ్ ఎయిడ్స్ అవగాహన కార్యక్రమానికి జాతీయ సేవా పథకం వాలంటీర్లలకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలు మొదట కళాశాల స్థాయిలో జరుగుతాయి. అక్కడ మొదటి బహుమతి సాధించిన వారు విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారు. ఇందులో ఎయిడ్స్ పై అవగాహన లో భాగంగా వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీ, నాటిక, పాటల పోటీ, పోస్టర్ డిజైనింగ్ లాంటి పోటీలు నిర్వహించబడును. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మద్దిలేటి గారు ప్రోగ్రాం అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లాలోని వివిధ కళాశాలల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం వెంకటరెడ్డి సుల్తానా షేక్ మీనాక్షి డాక్టర్ ఆనంద్ ది శేఖర్ బి వీరస్వామి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి సిహెచ్ రాజు జె రమేష్ డాక్టర్ వారిషా డాక్టర్ సరిత డాక్టర్ సుధాకర్ డాక్టర్ స్వప్న , హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్‌ను కలిసిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 20*

అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి అమలు కాని ఆరు గ్యారంటీలను ఎండగట్టి ప్రజల్లో కేసీఆర్ పట్ల ఉన్న నమ్మకాన్ని మేల్కొలిపి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించే దిశగా కృషి చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించినట్లు నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.తెలంగాణ భవన్ లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ గారి అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో భాగంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.



# యాదగిరీషుని సన్నిధిలో ప్రత్యేక పూజలు





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోత్స వ అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో గుర ువారం శ్రీస్వామి వారి సన్నిధిలో నిత్యా రాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్యవిమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవాలలో భాగంగా తిరువీధి సేవ, యాగశాల ప్రవేశం, వేద పూర్ణాహుతి, నివేదన, నీరాజన మంత్రపుష్పం, శాత్తుమరై, తీర్థప్రసాద గోష్టి కాం శ్రీపాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా శ్రీశ్రీశ్రీ వానమామలై మఠం 31వ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణల ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీస్వామి వారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీస్వామి వారి సువర్ణ దివ్య విమాన రాజగోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవములలో భాగంగా సాయంత్రం 6 గంటలకు శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం, ద్వారాది కుంభార్చన, బింబ, కుంభ, మండల, అగ్ని ఆరాధన, మూర్తి మంత్ర హోమములు, వారుణానువాక హోమం, ఛాయాధివాసం, నిత్య పూర్ణాహుతి, నివేదిన తీర్థ ప్రసాద గోష్టి, తిరువీధి సేవ, ఆలయంలోకి వేంచేయుట మొదలగు వేడుకలను వైభంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

# కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు

**రాజాపేట, ఫిబ్రవరి 20**



ఆకలి చావులు ఆత్మహత్యలు తప్ప అభివృద్ధి శూన్యమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. గురువారం రాజపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు పాలసిద్ధులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. సిపిఐ నాయకులు గవ్వల బిక్షపతి మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రాజపేటలో విలేకరులతో మాట్లాడారు. గీత కార్మికుల ప్రమాదం నివారించేందుకు కేసీఆర్ ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇవ్వాలని నిర్ణయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ పంచింది లేదన్నారు. 9 కోట్ల 80 లక్షల ఎక్స్రేషియా కాంగ్రెస్ విడుదల చేయలేదన్నారు. 15 నెలల్లో 475 మంది రైతులు, 55 మంది నేత కార్మికులు, 57 మంది ఆటో కార్మికులు, గురుకులాల్లో లెక్కలేనంత మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేకపోవడం విచారకరమన్నారు. రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ 35 శాతం మించి ఎక్కడ మాపి కాలేదన్నారు. రైతు భరోసా నిధులు కూడా పూర్తిస్థాయిలో వేయలేదన్నారు. పాడి రైతులకు నాలుగు రూపాయలు బోనస్ ఇస్తానని ఒక రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు నెలకి 2500 ఊసలేదన్నారు. కెసిఆర్ కిట్లు ఎక్కడ పంచలేదని గర్భిణి స్త్రీలు పసివి ల్లలు పాపం, ఉసురు ప్రభు త్వానికి తగులుతుందని శపించారు. బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్స వాలు ఘనంగా నిర్వ హించాలని కార్యకర్తలకు పిలు పునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ళు శ్రమించి తెలంగాణ సాధించి పదేళ్ల అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఏడాది కాలంలోనే ప్రజావ్యతిరేకత కూడ ్గట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పాలని కార్యకర్తలు ఆత్మస్థైర్యంతో నిలబడాలని పిలుప ్పునిచ్చారు. యువతకు మహిళల కు పెద్దపీట బి ఆర్ ఎస్ లో అవక ాశముంటుందని ప్రజల కోసం కలిసి పని చేయాలని ఆహ్వానించారు. పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్స వాలు పెద్ద ఎత్తున జరపాలని అందరికీ దిశ నిర్దేశం చేసారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా గద్దనెత్తినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు, కులవృత్తులకు తగిన ప్రోత్సా హం లభించేదని, బలహీనవర్గాలను బలహీనపరిస్తే ప్రభుత్వాలు కూలడం ఖాయని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పులి చంద్రమోళి, ఉల్లి రమేష్, మాడోత్ లక్ష్మణ్, మోత్కుపల్లి నవీన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, బిళ్ళకుదురు రాజు, మహేందర్ గౌడ్, రాములు నాయక్, పాల్గొన్నారు.

# గడువులోగా సీఎంఆర్ బకాయి చెల్లించాలి మిల్లులో తనిఖీలు చేపట్టాలి

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

సి యం ఆర్ బకాయి గడువు లోపు పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ సమావేశ మందిరం లో మిల్లర్లతో, పౌర సరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 17 లోపు రబీ 202223 కి సంబంధించి సి యం ఆర్ బకాయి పడిన 14 మిల్లర్లు ఇచ్చిన గడువు లోపు ఎఫ్ సి ఐ /పౌర సరఫరాల శాఖ కి పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అలాగే పౌర సరఫరాల సంస్థ మేనేజర్ బకాయి పడిన మిల్లులను నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు.ఎట్టి పరిస్థితిలో గడువు పెంచే అవకాశం లేనందున మార్చి 17 లోపు మిల్లర్లు సి యం ఆర్ బకాయి పంపించేందుకు సహకరించాలని అధికారులు రోజు మిల్లు వారీగా ఎంత బకాయి పంపిస్తున్నారో ప్రతి రోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశం లో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, డి యం ప్రసాద్, సివిల్ సప్లై డి టి లు, ఆర్ ఐ లు, అధికారులు, మిల్లర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశిత లక్ష్యాల్ని ఎంచుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలి

**త్రిపురారం.ప్రభాతవార్త:**



జీవితంలో విద్యార్థి దశ కీలకమైందని విద్యతోనే సామాజిక గుర్తింపు ఉంటుందని గమనించి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావడంతో పాటు, వారి తో పాటు ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల పరిసరాలతో పాటు, వంట, సరుకుల నిల్వ గదులను, విద్యార్థులకం దిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. అనంతరం ఆమె విద్యార్థుల విద్యాసామర్థ్యాలను, వారి అభిరుచులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ పాటించి విద్యార్థులకు ప్రభుత్వ నిబంధన మేరకు మెరుగైన, నాణ్యమైన, పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థినిలను సబ్జెక్టు వారీగా వారి సామర్థ్యాన్ని పరిశీలించి, పెద్దయిన తర్వాత మీరు ఏం అవుతారనే ప్రశ్నకు సమాధానం రాబట్టారు. విద్యార్థులందరూ తమకిష్టమైన సబ్జెక్టు సైన్స్ అని తెలిపారు. ఆమె వెంట తహసిల్దార్ గాజుల ప్రమీల, వసతి గృహ సంక్షేమ అధికారి సునీత తదితరులున్నారు.

# హైడ్రా కమీషనర్ రంగనాథ్ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



యాదాద్రి రియల్టర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం మాట్లాడుతూ తెలంగాణలో ఫార్మ్ ల్యాండ్ ఎవరూ కొనవద్దని పత్రికా ప్రకటన చేశారని, ఇప్పటికే హైడ్రా పేరుతో హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి పేదల బతుకును బుగ్గిపాలు చేసి రంగనాథ్ సాధించింది ఏమీ లేదని, పైగా ఇలాంటి మాటలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని పూర్తిగా తుడిచి పెట్టే విధంగా పెట్టుబడిదారుల్లో భయం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేసి రియల్ టర్ల ఆత్మహత్యకు కారణం అవుతున్నారని విమర్శించారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందాలనుకుంటే సీఎంకు మంచి సూచనలు చేయాలని, అంతేగాని ఇలా రియాల్టర్ ఉసురు పోసుకోవడం పేదల బతుకులు నాశనం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. తెలంగాణలో ఎల్ఆర్ఎస్ తీసుకురావడం హర్షిస్తున్నామని కానీ కటాఫ్ డేటు నాలుగు సంవత్స రాల క్రితం వరకు పెట్టడం బాధాకరమని ప్రస్తుతం వరకు దాన్ని పొడగించి ఎల్ ఆర్ ఎస్ విధానాన్ని అమలు చేయాలి తిరిగి జిపి లేఔట్ లో ప్రారంభించాలని పేర్కొన్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షులు కౌకుంట్ల బాల్రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి రేకల రాజు, ఆర్ఎస్ స్వామి గౌడ్, పసల శీను, కొంగరి శంకర్, గంగసాని నవీన్, సిలివేరు కిషోర్, ఆకుల చంద్ర మోళి, ఆలేరు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టకు చేరుకున్న శ్రీరామానుజ జీయర్‌స్వామి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**




శ్రీ యాదగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి స్వర్ణ విమాన గోపురము మహాకుంభ సంప్రోక్షణ కార్యక్రమమును పురస్కరించుకుని శ్రీ శ్రీ శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ మద్వేద మార్గ ప్రతిష్ఠాపనాచార్య శ్రీ శ్రీ శ్రీ వానమామలై మఠం 31 పీఠాధిపతులు శ్రీ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారు గురువారం యాదగిరిగుట్టకు విచ్చేసారు. ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం యాగశాలను సందర్శించి యాగనిర్వహణను పరిశీలించారు.

# ఓంకార్ స్ఫూర్తితో సామాజిక విప్లమోద్యమాలు సాగించాలి

### - రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

సామాజిక విప్లమోద్యమ నేత, ఎంసిపిఐయు వ్యవస్థాపక అధ్యక్షులు మద్దికాయల ఓంకార్‌స్ఫూర్తితో సమసమాజ స్థాపన కొరకు కృషి చేయాలని అ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. గురువారంస్థానికంగా అయన తెలంగాణ రాష్ట్ర కమిటి నిర్ణయాలను ప్రకటించారు. అనంతరం అయన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులువస్కుల మట్టయ్యతో కలిసి మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, భూస్వామ్య దోపిడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు సామాజిక ఉద్యమ పితామహుడుగా పేరుపొందిన అమరజీవి మద్దికాయల ఓంకార్ ్త జయంతి వార్షికోత్స వాలుమే 12న వరంగల్ జిల్లా మార్చాపూర్ వద్ద నిర్మించిన అయన స్మారక స్థూపం వద్ద ప్రారంభించి ఏడాది మొత్తం అన్ని ప్రాంతాల్లోనిర్వహించాలన్నారు. శత జయంతి ఉత్స వాల ముగింపు 2026 మే 12న వరంగల్ జిల్లా నర్సంపేటలో ముగింపు సభ ఉంటుందన్నారు. సుధీర్ఘ కమ్యూనిస్టు ఉద్యమ కాలంలో సమరశీల పోరాటాలు, కమ్యూనిస్టుల ఐక్యత, ఐక్యవేదిక నిర్మాణం, బహుజన శక్తుల సమీకరణ, సామాజికన్యాయం తదితర అంశాలపై పోరాడిన మహాయోదుడు అన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలనిఎంసిపిఐయూ అధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు




చేపట్టనున్నట్లు ఎంసిపిఐయూ రాష్ట్ర నాయకురాలు వస్కుల సైదమ్మ అన్నారు. గురువారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 28న అన్ని తహాశీల్ధార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా మార్క్సిస్టు మహోద్యమనేత కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్స వాలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి గాదగోని రవి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, రాష్ట్ర కమిటి సభ్యులు పోతుగంటి కాశీ తదితదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రవీందర్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు


*మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థి పూల రవీందర్ విజయం సాధించాలని సూర్యాపేట జిల్లా లింగమంతులస్వామి దేవాలయంలో బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికల్లో బిసి ఉపాధ్యాయులందరూ రవీందర్ గెలుపు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలోరానున్నది బిసిల రాజ్యమేనని, రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలు విజయం సాధించి రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకరావాలన్నారు. అయన వెంట రవి, ఉపేందర్, వరప్రసాద్, సతీష్‌లున్నారు.

## మా చెరువును నింపండి ఇందుగుల రైతుల ఆవేదన

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.*



మండలంలోని, ఇందుగుల గ్రామానికి చెందిన చెరువు ను, నింపాలని, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గతంలో పలు మార్లు, అధికారుల దృష్టికి, మంత్రి దృష్టికి కుడా తీసుకుపోవడం జరిగిందని, కొన్ని నెలల క్రితం, కేవలం కొన్ని రోజులు నీటి విడుదల చేయగా కొంత నీరు చేరినప్పటికి, ఇప్పుడు ఎండల తీవ్రత పెరగక ముందే, కనీసం చెరువులో చుక్క నీరు లేకపోవడం తో, గ్రామంలో చెరువు లో నీళ్లు లేక, చెరువు అడుగంటి, చుట్టుపక్కల బోర్లు, బావులు పూర్తిగా ఎండిపోయిన పరిస్థితి తో, ముందు ముందు, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో పంట పొలాలు, నోటికాడికొచ్చి ఎండి పోయే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు, మాట్లాడుతూ దాదాపు 100 వంద ఎకరాల విస్తీర్ణం గల చెరువులో చుక్క నీళ్లు లేక పోవడంతో, ఇక నైనా, అధికారులు చొరవ తీసుకొని, పానగల్ చెరువునుండి, డి 40 కాలువ ద్వారా చెరువును నింపి ఊరిని బతికించాలని ఇందుగుల గ్రామ రైతులు అధికారులను వేడుకుంటున్నారు, ఓ పక్క కలెక్టర్ గ్రామాలలో తాగు, సాగు నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు చెబుతున్నా, ఇది ఆచరణలో ఎక్కడ కనబడటం లేదని, (ఏ ఈ ), (డీ ఈ )లను చరవాణిలో సంప్రదించినప్పటికి వారు స్పందించ లేదని తెలిపారు. ఇక నైనా అధికారులు దృష్టి సారించాలని, లేని పక్షం లో, రాబోయే రోజుల్లో గ్రామ రైతులతో మండల కేంద్రం లో ఆందోళన చేపట్టడం జరుగుతుందని ఇందుగుల గ్రామ రైతులు తెలియచేశారు.

## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పద్మ

*త్రిపురారం. ప్రభాత వార్త:*



త్రిపురారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మండలంలోని నడిమి తండా గ్రామానికి చెందిన ధనావత్ ప ద్మ నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు సూచనల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతుల మీదుగా ఈ మేరకు ఆమె గురువారం నియామక పత్రం అందుకున్నారు. అనంతరం పద్మ మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గానికి చెందిన అందరి సహకారంతో తాను పార్టీ పటిష్టత కొరకు పనిచేస్తున్నందుకు గుర్తింపుగా తనకు రెండవసారి పదవి రావడం హర్షనీయమన్నారు. తనని మోకానికి సహకరించిన సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ ఎంపీ కుందూ రు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి లతోపాటు పలువు రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## స్వతంత్ర అభ్యర్థి, పన్నాల గోపాల్ రెడ్డి ని గెలిపించండి

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.*



తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొపెసర్ కోదండారామ్ తో సహా, ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ లు, డిగ్రీ లెక్చరర్ లు, గురుకుల సొసైటీ, యూనివర్సిటీ ప్రొపెసర్స్, ప్రగతి శీల ప్రజాస్వామ్య ఉపాధ్యాయులు బలపర్చిన, ఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి కి, మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ, గురువారం నాడు మండలం లోని, మాడుగులపల్లి, కుక్కడం కస్తూర్బా గాంధీ పాఠశాలలో, విరామ సమయం లో ఉపాధ్యాయులను ఓటు అభ్యర్థించిన (టీజెఎస్ ) తెలంగాణ జన సమితి నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీ గుండె బోయిన నాగేశ్వరావు యాదవ్, కార్యక్రమం ఆయన వెంట టీజెఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం


*త్రిపురారం. ప్రభాతవార్త*

. మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాలలో హిందీ సబ్జెక్టు బోధించుటకు (టీజీటీ ) అతిధి ఉపాధ్యాయ ప్రాతిపదికన పనిచేయ ుటకు అర్హులైన అభ్యర్థులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం స్థానికంగా ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు గంట ఆధారిత పద్ధతిలో హిందీ బోధించేందుకు ఆధారత పద్ధతిలో అర్హులైన అభ్యర్థులు ఈనెల 22 వరకు దరఖాస్తు సమర్పించుకోవచ్చ న్నారు. పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన నియమితులయ్యే ఈ పోస్టుకు అభ్యర్థులకు 24న డెమో నిర్వహించనున్న ట్లు తెలిపారు.

## సామర్థ్యాల గుర్తింపే అంతర్గత మార్కుల లక్ష్యం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మార్చిలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించేందుకు చేపట్టిన పలు కార్యక్రమాలలో భాగంగా అంతర్గత మార్కుల పరిశీలన జరుగుతుందని బృంద నాయకులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వంగూరి వీరయ్య అన్నారు. మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం పదవ తరగతి విద్యార్థులు అంతర్గత మార్కుల పాఠశాలలో భాగంగా జిల్లా స్థాయి మార్కుల పరిశీలనబృందం అంతర్గత పరీక్షల్లో విద్యార్థులకు వేసిన మార్కులు, పరీక్షలు రాసిన విధానం, ఫెయిర్ నోటు పుస్తకాలు తదితరులు పరి శీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి బృంద సభ్యులు నాగయ్య, అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి లతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, లక్ష్మీ, మాలోత్ దశరథ నాయక్, శ్రీనివాస్, విజయలక్ష్మి, ఝాన్సీ, నరేందర్, లలిత తదితరులున్నారు.



## ఎన్ఎస్అర్‌ను ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలి

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*




తెలంగాణసాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి(ఎన్ఎస్అర్) అశయాలను సాధించాలనిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎన్ఎస్అర్ 6 వర్ధంతిని నిర్వహించిఅనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్ఎస్అర్‌నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేశారని, అయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, అయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులుఅవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయారని, త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు చేస్తారన్నారు. ఎన్ఎస్అర్ అశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పనిచేయాలని, ప్రజా సమస్యలపైప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, పోలేబోయిన వరలక్ష్మి, వినోద్‌నాయక్, సీనియర్ నాయకురాలు పద్మ, పాండు, తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఊర్మిళ, అరుణ, గోవర్ధనా, లక్ష్మినారాయణ, రామచంద్రు, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలి

### జిల్లా వైద్యాధికారి కోటాచలం

*గరిడేపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

:జిల్లాలో అమలు చేస్తున్న నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం కోరారు. మండలంలోని గార కుంట తండా గ్రామంలో నిర్వహిస్తున్న నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం, దగ్గినప్పుడు రక్తం పడటం, దగ్గు, ఆయాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. టిబి రహిత సమాజం నిర్మించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. దీనిలో భాగంగా 51 మందికి తెమడ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. 13 మందిని ఎక్స్ రే కోసం హుజూర్నగర్ లోని ఏరియా హాస్పిటల్ కి రిఫర్ చేయడం జరిగిందని తెలిపారు. వీటితో పాటు హెచ్ఐవి టెస్టులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు ప్రతి ఒక్కరికి బిపి షుగర్ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు.



ఆకస్మికంగా తనిఖీ : గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా వైద్యాధికారి కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీనిలో భాగంగా వార్డు, ఫార్మసీ, ఓపి విభాగాలను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. అనంతరం గారకుంటతండా గ్రామానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరేష్, ఎస్ ఓ వీరయ్య, టిబి నోడల్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, ఎం ఎల్ హెచ్ పి లు అశోక్, సాయి, ఎంపీ హెచ్ ఏ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్, గ్రామ కార్యదర్శి మమత, ఏఎన్ఎంలు విజయ, కవిత, ఐ సి టి సి కౌన్సిలర్ విజయకుమార్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

*.చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 20*



విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జాతీయ కబడ్డీ క్రీడా కారుడు మోర్తాల నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తమ్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ ఉచితంగా అందించారు.. అందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది స్పోర్ట్స్ మెటీరియల్ అందిం చినందుకు ధన్యవాదములు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు చేయూత అందిస్తున్న హెచ్ఎన్ఎస్ ఫౌండేషన్

*గరిడేపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని గారకుంట తండా గ్రామానికి చెందిన నాయక్ అతని సోదరుడు నరేందర్ నాయక్ ఆధ్వర్యంలో హెచ్ ఎన్ ఎస్ బ్రదర్స్ ఫౌండేషన్ పేరుతో చేపడుతున్న సేవ కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని సర్వారం సహకార సంఘం మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని గారకుంట తండా గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో పనిచేస్తున్న ఆ వురెళ్ళ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందారు. బాధిత కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకు వచ్చి హెచ్ ఎన్ ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ల కుటుంబానికి 25 కేజీల బియ్యం, ఒక నెలరోజుల పాటు ఆయనకు ఉపయోగపడే మందులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎన్ఎస్ ఫౌండేషన్ ని నిర్వహిస్తున్న గుగులోతు హేమ్లా నాయక్ నరేందర్ నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సాంపు నాయక్, హేమ్లా నాయక్, రవీందర్ నాయక్, నరేందర్ నాయక్, శ్రీనివాస్ నాయక్, బత్తులకూరి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుర్రం జయమ్మ

*గరిడేపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



:గరిడేపల్లి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన గుర్రం జయమ్మ ను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గురువారం నియమించారు. గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు మండలాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుర్రం జయమ్మ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ మేరకు హైదరాబాదులోని గాంధీభవన్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలో గుర్రం జయమ్మకు నియామక పత్రాన్ని అందజేశారు. గుర్రం జయమ్మ గత పది సంవత్సరాలుగా గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గా పనిచేస్తున్నారు. ఇప్పుడు ఆమెను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియమించారు. ఈ సందర్భంగా గుర్రం జయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తం కుమార్ రెడ్డి సహకారంతో తనకు ఈ అవకాశం దక్కిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి రాష్ట్ర, జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు, అనురాధలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ పరిధిలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తనకు పార్టీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ఆమె తెలిపారు.

## గరిడేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా రజిత

*గరిడేపల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :*

గరిడేపల్లి మండలం ఎల్బి నగర్ గ్రామానికి చెందిన చామకూరి రజితను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియమించింది. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని గాంధీ భవన్లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు అనురాధ ఆధ్వర్యంలో చామకూరి రజితకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు చామకూరి రజిత మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అనురాధకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనకి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎల్బీనగర్ గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పార్టీకి అందించిన సేవలను గుర్తించి తనకి పార్టీ ఈ అవకాశం కల్పించినందుకు ఆమె హర్షం వ్యక్తం చేశారు.






## సోమప్ప మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోనిశ్రీ సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ఈనెల 24 నుండి 26 వరకు నిర్వహించే మహాశివరాత్రి మహోత్సవాల వాల్ పోస్టర్ ను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు మాలోతు బాలమణి నాగు నేరేడుచర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం చిన్న వెంకటరెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రహీం, ప్రవీణ్ , అజయ్ పాండు నాయక్ రంగారెడ్డి అజీజ్ కృష్ణారావు వెంకయ్య నాగు గంట సైదులు, పెండెం సైదులు గోవర్ధన్ రవి కరుణాకర్ మన్నయ్య సొందు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఎం ఎల్ సి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



ఈనెల 27న జరిగే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని గురువారం తాహసీల్దార్ సురగిసైదులు, ఎస్ ఐ రవీందర్,ఎంఈవో సత్యనారాయణ రెడ్డిలు పరిశీలించారు, మండలంలో మొత్తం 95 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, దానికి అనుగుణంగా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వారి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు. ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎల్ఆర్ఎస్ ను రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ గురువారం అన్నారు. నో ఎల్ ఆర్ఎస్.. నో బీఆర్ఎస్ అని, మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రుద్దు చేస్తామని ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు, మంత్రులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు, అధికారంలోకి వచ్చిన తరువాత నాడు ఇచ్చిన హామీలను మర్చిపోయి ఎల్ఆర్ఎస్ ను బలవంతంగా వసుళ్ళూ చేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎస్ఆర్ఎస్ ను రద్దు చేసి ప్రజలపై భారం తగ్గించాలని డిమాండ్ చేశారు

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



: అనుమతి లేకుండా ఇసుక తర లిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి ము త్తయ్య తెలిపారు. ఆ। తెలిపిన వివరాల ప్రకారం గురువారం మ ధ్యాహ్నం సమయంలో హుజూర్ నగర్ పట ్టణానికి అనుమతి లేకుండా లింగగిరి వాగు నుంచి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను లింగగిరి రోడ్ లో కాసవారిగూడెం స్టేజి సమీపంలో పట్టుకొని యజ మాని హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజు పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు.

## రాజాపేట లో రైతు సంఘం కౌన్సిల్ సమావేశం

*రాజాపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*

రాజాపేట మండలం రైతు సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశం గురువారం మండల కేంద్రమైన రాజాపేట లో జరిగింది. ఈ సమావేశానికి ఒగ్గు కరుణాకరు అధ్యక్షతన 8 గ్రామాల నుండి రైతులు పాల్గొని మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చర్చించారు. రైతుల సమస్యల పై మార్చి ఒకటో తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా మూడవ మహాసభ కావారం ధర్మారెడ్డి గూడెం చౌరస్తాలో జరుగుతుందని, ఈ సభలో జిల్లాలో సాగునీరు సమస్య, రైతులకు గిట్టుబాటు ధరల పై,రైతుల రుణమాఫీ, రైతు భరోసా ఇతర అన్ని విషయాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం ముందు చర్చించి నిర్ణయాలు తీసుకొని, జిల్లా కలెక్టర్ కు, ముఖ్యమంత్రి కి మన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లకి రైతుల సమస్యలు చర్చించి నివేదికలు అందిస్తామన్నారు. మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలన్నారు. రాజాపేట మండలానికి రైతు సమస్యల పై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుల మేరకు మండలంలో రైతు సంఘం కమిటీని



ఎన్నుకున్నారు. కొత్త కమిటీకి అధ్యక్షుడిగా ఒగ్గు కరుణాకరు, ప్రధాన కార్యదర్శిగా ముక్క పోశయ్య, నర్సింగ్, లింగం లను ఎన్నుకున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో రైతుల సమస్యలపై ప్రభుత్వానికి తెలియపరచడానికి రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉంటానని రైతు సంఘం అధ్యక్షుడు ఒగ్గు కరుణాకర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఈ మండల పార్టీ కార్యదర్శి చిగుర్ల లింగం పాల్గొని పార్టీని బలోపేతం రైతుల సమస్యలను పరిష్కారం చేసుకోవాలని రైతు రుణమాఫీలు సరిగా కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మూల పోశయ్య, మూల హరినాథ్, మాచర్ల నరసయ్య, దేవి సత్తయ్య, గొల్లూరి రాములు, మండలంలో రైతులపై అవగాహన ఉన్న ఊటుకూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన మల్లారెడ్డి

*రాజాపేట, ఫిబ్రవరి 20*




రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు సంఘ నాయకులు కల్లూరి మల్లారెడ్డి గురువారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మల్లారెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, తుర్కపల్లి మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింలు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పులి చంద్రమోళి, ఉల్లి రమేష్, మాదోత్ లక్ష్మణ్, మోత్కుపల్లి నవీన్, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, బిళ్ళకుదురు రాజు, మహేందర్ గౌడ్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## యువత శివాజీ అడుకుజాడల్లో నడవాలి

*..ఆలేరు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*



యువత ఛత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలని అయిలీ సందీప్, పాషికంటి సంపత్, లు అన్నారు. గురువారం హిందూ హృదయ సామ్రాట్ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు పురస్కరించుకొని, పట్టణం లో స్థానిక వివేకానంద విగ్రహం నుండి కనకదుర్గ దేవాలయం వరకు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ధర్మ పరిరక్షణ కోసం శివాజీ ఎనలేని కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, బడుగు జహంగీర్, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, మండల అధ్యక్షులు కుమారస్వామి యాదగిరి గుట్ట పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కళ్లెం రాజు,మైదం భాస్కర్,పేరపు ఆనంద్ వినయ్,అనిల్ శ్రావణ్ కటకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు -చావ రవి

*ఆలేరు ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త)*



ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. గురువారం పట్టణం టి అండ్ జి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, మరోసారి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించి శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టా ప్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణమ్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, సీనియర్ నాయకులు పెండెం నాగర్జున, కృష్ణారెడ్డి, గిళిగినీ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వై వెంకటేశ్ యాదవ్, ఎం డి సయ్యద్, జిల్లా కమిటీ సభ్యులు బి.నర్సి రెడ్డి, కార్యకర్తలు వి సిద్దేశ్వర్, కే సత్యనారాయణ, ఎ నరేష్, పి భాస్కరాచారి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో శివాలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

*రాజాపేట, ఫిబ్రవరి 20*



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయం 17వ, వార్షికోత్సవం, శివరాత్రి ఉత్సవములు, స్వామివారి కల్యాణోత్సవ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. దేవాలయం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఆలయంలో నిర్వాహకులు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. 25వ, తేదీన స్వస్తివాచరంతో కార్యక్రమాలకు ప్రారంభమవుతాయని 26వ తేదీ శివరాత్రి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదానం, రాత్రి శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, ఆలయ అర్చక స్వాములు శంకు భద్రప్ప, నిర్వాహకులు, భక్తులు, దాతలు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

*రాజాపేట, ఫిబ్రవరి 20*

ఢిల్లీ సీఎం గా రేఖాగుప్తా ను నియమించడంతో రాజపేట మండలం ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో రాజపేట పట్టణ కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి బిజెపికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్, కోశాధికారి బెజగం చంద్రశేఖర్, ఉప్పల శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, నంగునూరు కిష్టయ్య తదితరులు పాలాభిషేకం చేశారు. అంతకుముందు నంగునూరు కిష్టయ్య జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ గా ఉద్యోగన్నతి

### బచ్చలకూర వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపిన సిబ్బంది

**కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** కూసుమంచి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బచ్చల కూర వెంకటేశ్వర్లు కు ఏ ఎస్ ఐ గా ఉద్యోగున్నతి పొందారు. ఈ మేరకు గురువారం సిపి సునీల్ దత్ ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ విధి నిర్వహణలో



బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఒక్కో మెట్టు అధిరోహిస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించినట్లు ఏఎస్ఐ బచ్చలకూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చలకూర వెంకటేశ్వర్లు కూసుమంచి ఎస్సై నాగరాజు, మిగతా సిబ్బంది అభినందించారు.

## డిజిటల్ పంట నమోదు వేగవంతం చేయాలి

: ఏడిఏ కూసుమంచి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలో చేపడుతున్న డిజిటల్ పంట నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఏడిఏ సరిత సూచించారు. గురువారం మండలంలోని జీలచెరువు గ్రామంలో ఏఈఓ ఆధ్వర్యంలో చేపడుతున్న డిజిటల్ పంట సర్వే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ పంట నమోదు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆమె గ్రామంలోని రైతులకు పామాయిల్ పంట సాగు విధానంపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగు వల్ల రైతుకు అధిక లాభాలు రావడానికి అవకాశం ఉందని తెలిపారు.

## విమర్శలు చేస్తే సహించేది లేద

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



తప్పుడు ఆరోపణలు చేసి రాజకీయ లబ్ది పొందేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ల పైన అబద్ధపు ప్రచారాలు చేస్తే సహించేది లేదని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఏపూరి తిరుపమ్మ సుధీర్ హెచ్చరించారుగురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మెంబెర్స్ కలిసి సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాల నుండి కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి జీవితాలను అంకితం చేసి ఎక్కడ అవినీతి లేకుండా నీతి నిజాయితీగా రెండు నియోజకవర్గాలను అభివృద్ధి చేసింది,ఇప్పుడు అభివృద్ధి చేస్తుంది మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిలని అన్నారు.గెలిచిన ఏడాది లోపే 1200 కోట్ల రూపాయలతో తాగునీరు,సాగునీరు రోడ్లు,డ్రైనేజీ,కాలువలతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నది ఎమ్మెల్యే పద్మావతి అని అన్నారు.ఎమ్మెల్యే పైన నిరూపించలేని ఆరోపణలు చేసి వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా నోటికి వచ్చినట్లు మంత్రి,ఎమ్మెల్యేల పైన ఎవరైనా తప్పుగామాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పోతూ ఎవరికి ఇబ్బంది కలగకుండాప్రశాంతమైనవాతావరణంలో ప్రజలను,వ్యాపారాలను,ఉద్యోగాలు చేసుకునే విధానం గా సూపరి పరిపాలన అందిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి కే దక్కిందన్నారు .మంత్రి ఎమ్మెల్యేలకు కుల పిచ్చి మత పిచ్చి లేదని వారికి కేవలం అన్ని వర్గాలను అభివృద్ధి చేయటం ప్రజలకు మేలు చేయడం తప్ప మరేది తెలియదన్నారు. కులాల వైపు ప్రజలు నిలబడరని కేవలం అభివృద్ధి వైపే నిలబడతారని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గెలుపుతో నిరూపితమైందన్నారు ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బషీర్,మల్లు వెంకట్ రెడ్డి, గునుగుంట్ల శ్రీనివాస రావు,పొలంపల్లి వెంకటేశ్వర్లు,రాపోలి శ్రీను,చింతకుంట్ల సూర్యం,తమ్మనబోయిన వీరబాబు,జొన్నలగడ్డ మణెమ్మ,దొంగల నాగ వేణు,పోతుగంటి అభిరామ్ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దుకు కృషి ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట



సెప్టెంబర్ ఒకటవ తేదీ నాటికి సిపిఎస్ రద్దు చేసేలా కృషి చేస్తానని కాంగ్రెస్ అధికార ప్రతినిధి వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఏప్రిల్ నాటికి మెరుగైన పిఆర్సి ఇప్పిస్తామని దసరా పండుగ నాటికి సర్వీస్ రూల్స్ సాధిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి గురుకుల పాఠశాలల సమయం తొమ్మిది గంటలకు ప్రారంభించేలా కృషి చేస్తామని ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పాఠశాల సమయం ఉదయం 9 గంటలకు ప్రారంభించేందుకు ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో కేజీబీవీ ఉపాధ్యాయులకు పే స్కేల్స్ ఇప్పిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు 342 జీవోను పునరుద్ధరించేలా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందిస్తాం

. నూతనకల్.. ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఎస్సారెస్పీ కాలువల ద్వారా చివరి ఎకరా వరకు సాగునీరు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో నూతనకల్ మండలంలోని చివరి ఆయకట్టు వరకు ఒకటి రెండు రోజుల్లో నీరు అందిస్తామని అందించే విధంగా అధికారులతో సమన్వయం పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బంటు బద్రి సాయి గణేష్ మహేష్ అశోక్ కిరణ్ మహేందర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి న్యాయ పోరాటం

.నాగారం ఫిబ్రవరి 20 ప్రభాతవా

గ్రత మూడు సంవత్సరాల నుండి నన్ను ప్రేమించానని నేను లేకుంటే బతకలేనని ఎన్నో మాయమాటలు చెప్పి ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మని మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ ప్రబుద్ధుడు ఇది తెలిసిన ప్రేమించిన యువతి గురువారం ప్రియుడి ఇంటి ఎదుట మోన పోరానికి దిగింది. యువతి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమల అనే యువతిని ప్రేమించానని తన వెంటపడి నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి మాయ మాటలు చెప్పి ఒప్పించాడు అని తెలిపారు. అప్పటి నుండి ఇద్దరు ఒకటి అయ్యారు.యువతి పలుమార్లు నాగరాజుతో మనం ఇద్దరం పెళ్లి చేసుకుందాం అనగా ఇప్పుడెందుకు తొందర నీకు నేను ఉద్యోగం ఇప్పిస్తా కొన్ని డబ్బులు ఖర్చయితాయి అని చెప్పి తన దగ్గరి నుంచి డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా కొన్ని రోజులు ఆగమని యువతిని మభ్యపెడుతూ వచ్చాడన్నారు. తీరా ఆ యువకుడు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో గ్రామస్తుల సహకారంతో యువకుడి ఇంటి ఎదుట మోన పోరాటం చేస్తోంది.అతని పై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని యువత వేడుకొంటుంది.

## మూగ జీవాల దాహార్తిని తీర్చిన గంగయ్య

నూతనకల్.. ఫిబ్రవరి 20 ప్రభాత వార్త

ఎండలు ఎక్కువ కొడుతుండడంతో మూగ జీవాలు రోడ్లపై దాహంతో ఉండడం గమనించి పక్కనే ఉన్న బోరింగ్ వద్ద మూగజీవాలు దాహం కోసం తిరుగుతుండడంతో అటువైపుగా వెళుతున్న యువజన కాంగ్రెస్ నాయకులు కొరివి గంగయ్య యాదవ్ గమనించి పక్కనే ఉన్న బోరింగ్ను కొట్టడంతో అక్కడ ఉన్న మూగజీవాలు తమ యొక్క దాహార్తిని తీర్చుకున్నాయి మూగజీవాలపై తనకున్న దాతృత్వాన్ని చూపెట్టుకున్నాడు

## బడుగుల సోమయ్య కుటుంబానికి హార్దిక సాయం

తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో బడుగుల సోమయ్య కుటుంబానికి బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీ 13వ వార్డు చెందిన బలుగుల సోమయ్య ఇటీవల మరణించినారు వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ మండల నాయకులు కందుకూరి బాబు,ఊడూరు శీను, కందుకూరి శంకర్, వసగండ్ల నరేష్, ఏకలవ్య, నాగరాజు, సోమయ్య,నరేష్ తదితరులు ఉన్నారు.




## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు



.నాగారం ఫిబ్రవరి 20 ప్రభాతవా

కుటుంబ పెద్ద పక్షవాతం తో మంచాన పడగా అనాథత్వం తో ఇద్దరు కూతుర్లు ( అక్క చెల్లెలు) జీవితం పూర్తిగా అంధకారం అవడంతో పాటు ఇటీవల తల్లి క్యాన్సర్ మహమ్మారి బారిన పడి చనిపోవడంతో ఆ కుటుంబం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నది. వారి దయనీయ పరిస్థితిని చూస్తే ఎవరికైనా కడుపు తరుక్కుపోతుంది. ఈ దీన గాథ గురించి తెలుసుకోవాలంటే సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామంలోకి వెళ్లాలి. నాతి రమేష్ రాణి దంపతులు రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం, వీరికి సునిత నవ్య ఇద్దరు కూతుళ్లు, నరేష్ కుమారుడు ఉన్నారు. పుట్టుకతోనే సునీత, నవ్య లకు అందత్వం వారి జీవితానికి పెను శాపంగా మారింది. వాళ్లిద్దరూ ప్రపంచాన్ని చూడలేని దౌర్భాగ్య స్థితి, తండ్రి రమేష్ ఇసుక లారీలకు ఇసుక ఎత్తే కూలి పనులు చేసే క్రమంలో నరాలు సత్తికిలబడిపోయి పక్షవాతం బారిన పడ్డాడు. తల్లి రాణి హైదరాబాదులో ఇరుగు పొరుగు ఇండ్లలో పనులు (కూలి పనులు)చేసి కుటుంబాన్ని నడిపేది, ఇటీవల రాణి కడుపులో క్యాన్సర్ కంతి (గడ్డ) ఏర్పడముతో ఆపరేషన్ చేయాలని డాక్టర్లు నిర్ధారణ చేశారు. కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న తరుణం లో ఆపరేషన్ అయ్యే ఖర్చు తాను భరించలేనని దిగులుతో మంచాన పడి గుండెపోటు కు గురై మృతి చెందింది.కుటుంబం పెద్దదిక్కు రమేష్ పక్షవాతం కు గురియే అచేతన స్థితిలో ఉండడం, అక్క చెల్లెలు అంధకారము లో ఉండటముతో ఇప్పుడు ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.చివరికి తల్లి కి దినకర్మలు చేయలేని స్థితిలో ఉన్నారు. ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాన్నికి సహాయం చేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలుపెట్టాలి.

తిరుమలగిరి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.




వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని తిరుమలగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఎస్సారెస్పీ కెనాల్ నుండి రైతులు వ్యవసాయం కోసం విడుదల చేసిన నీటిని చివరి ఆయకట్టు వరకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవికాలంలో త్రాగునీటిని ప్రతి గ్రామంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు అధికారులు వాటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని వారన్నారు ఏ గ్రామంలోనైనా ఇబ్బందులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు . అలాగే మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపైన కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాన్ ఎరబుల్ భూములను గుర్తించాలి. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి హరి ప్రసాద్ ఎంపీడీవో లాజర్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ మహేష్ మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరావు ఇరిగేషన్ ఏఈ అమర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆరోగ్య పరిశోధనలకు ఊతం

*బీబీనగర్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలోఆరోగ్య సంరక్షణ పరిశోధనలను మరింత మెరుగుపరిచేందుకు వీలుగా భారత ఆరోగ్య పరిశోధనా సంస్థ (డీహెచ్ఆర్) ఆధ్వర్యంలో బీబీనగర్ లోని అఖిల భారతీయ వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో నాలుగు రోజుల వర్క్ షాప్ గురువారం మొదలయ్యింది. సిస్టమేటిక్ రివ్యూస్ అండ్ నెట్ వర్కింగ్ సపోర్ట్ ఇన్ హెల్త్ (ఎస్ఏఆఏఎన్ హెచ్) కింద నిర్వహించే సదస్సులకు డీహెచ్ఆర్ నిధులు సమకూరుస్తుంది. ఇలా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రీజియన్ల పరిధిలో బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా సారథ్యంలో నిర్వహించే ఈ సదస్సుకు పలువురు వైద్యులు, దంతవైద్యులు, నర్సులు, వైద్యశాస్త్ర నేపథ్యం వున్న ఇతర నిపుణులు సహా దాదాపుగా 30 మంది మధ్యస్థాయి నుంచి ఉన్నతశ్రేణి అధ్యాపకులు హాజరయ్యారు. పరీక్షల విభాగం డీన్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్ అశోక్ జాన్ ఈ వర్క్ షాప్ నిర్వహణకు నిధులు దక్కించుకున్న ఎయిమ్స్ ను అభినందిస్తూ, సదస్సుకు విచ్చేసిన వివిధ విభాగాల నిపుణులను స్వాగతించారు. భారత ఆరోగ్య పరిశోధనా విభాగం నుంచి పరిశీలకులుగా హాజరైన సైంటిస్ట్ డాక్టర్ వికాస్ ధికవ్ ఈ వర్క్ షాప్ లక్ష్యాలను వివరించి మార్గదర్శనం చేశారు. ఆరోగ్య రంగంలో నాణ్యమైన పరిశోధనల ఆవశ్యకతను ఎయిమ్స్ పరిశోధనా విభాగం డీన్ డాక్టర్ సంగీతా సంపత్ వివరించారు. వర్క్ షాప్ ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ సాయికృష్ణ టిక్కా దీని లక్ష్యాలను, తద్వారా సాధించబోయే అంచనాలను ప్రముఖంగా ప్రస్తావించారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో అధిక నాణ్యత గల క్లినికల్ మార్గదర్శకాలు మరియు పరిశోధనల




అభివృద్ధికి ఈ వర్క్ షాప్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ విధమైన సదస్సు నిర్వహణ ఎయిమ్స్ వైద్య పరిశోధనా రంగంలో ఒక కీలకమైన ముందడుగు అని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో జిప్ మెర్, కేఎంసీ మణిపాల్, ఐసీఎంఆర్ సెంటర్ ఫర్ ఏజింగ్, కోల్‌కతా, ఈఎస్సీఐ, చెన్నై, ఈఎస్సీఐ బెంగళూరు, పీజీఐఎంఈఆర్, చండీగఢ్ వంటి ప్రముఖ సంస్థలకు చెందిన వైద్య నిపుణులు, ప్రఖ్యాత వక్తలు, మోడరేటర్లు పాల్గొన్నారు. వాస్తవంగా ఈ వర్క్ షాప్ నకు సంబంధించిన వర్చువల్ సెషన్‌లు జనవరి 3, 2025న ప్రారంభమయ్యాయి. ఈ సదస్సుకు హాజరైన వారంతా కూడా అన్ని సెషన్‌లకు హాజరై, సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని బీబీనగర్ ఎయిమ్స్ అధికారులకు సూచించారు. ఈ సదస్సులో ఎయిమ్స్ కు చెందిన పలు విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.




# రెక్కల రామక్క దేవుడు వనం నుంచి జనంలోకి

*,ఆల్లపల్లి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*





కొమరం వారి వేలవెలుపు అయిన రెక్కల రామక్క దేవుని జాతర మూడో రోజు గురువారం ఆదివాసి గిరిజన సంప్రదాయాలతో మారు మోగిన రామక్క జాతర అంబరాన్ని అంటిన రెక్కల రామక్క దేవుడు జాతర మండలంలో మర్కోడు గ్రామంలో పెద్దూరు గ్రామంలో మహా అద్భుతంగా ఒక పండగ వాతావరణం లో జన సమూహంతో ఆలయ ప్రాణంగం నిండిపోవడంతో రంగురంగుల లైటింగ్ మధ్యలో డప్పుసప్పుల మధ్య గిరిజన నృత్యాలతో పాండవుల గుట్ట నుండి వన దేవతను ఆలయ పూజారులు వడ్డెలు గిరిజన నృత్యాలతో డోలు చప్పుల మధ్య ఎదురుకోలతో ఎదుర్కొని వన దేవతను గద్దెలపై తీసుకువచ్చి కొలువు తీర్చా రు. ఈ మహా అద్భుతంగా జరిగే రెక్కల రామక్క దేవుడు జాతరకు కొమరం వారు వంశీయులు వరంగల్ భూపాలపల్లి ఖమ్మం ములుగు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ మహా జాతరకు కొమరం వారి వంశీయులు ఆయన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తన కుటుంబ సభ్యులతో 18 వ తారీకు నుంచి పాల్గొని జాతర కార్యక్రమాలలో వచ్చే భక్తులు కోసం నిత్యం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఎవరికి ఏ భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయం టీం బృందాన్ని జాగ్రత్తలు తీసుకోవడం డప్పు చప్పుల నృత్యాలతో పాటు దేవుని కార్యక్రమంలో నిమగ్నమై పాల్గొన్నారు. వీరితో పాటుగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇల్లందు డిఎస్పి చంద్రబాను రెక్కల రామక్క దేవుని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. పోలీసు వారి సహకారంతో ఈ మహాజాతర్లో భక్తులకు ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకున్నా రు ఇంత మహా జాతర వైభవంగా జరిగేందుకు కొమరం వంశీయులు మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు కొమరం వెంకన్న కొమరం సత్యనారాయణ కొమర రామ్మూర్తి కొమరం ప్రభాకర్ మైపతి అరుణ్ కుమార్ కొమరం వెంకటేశ్వర్లు వెంకటకృష్ణ కొమరం సతీష్ ఈ రెక్కల రామక్క దేవుని జాతర సందర్భంగా కొమరం రాంబాబు ఆధ్వర్యంలో పీటీలు వెంకటనారాయణ బృందం తో ప్రత్యేక టీం ఏర్పాటుచేసి ఆటల పోటీలు ఏర్పాటు చేయడంతో ప్రత్యేక పాత్ర వహించారు మండలంలో మహాద్భుతంగా జరిగే రెక్కల రామక్కా దేవుడు జాతరకు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజపేట తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

*రాజాపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*




రాజపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఫిర్యాదులు చేసేందుకు ప్రత్యేక బాక్సును ఏర్పాటు చేశారు. ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ఈ బాక్స్ ను తాసిల్దార్ కార్యాలయం ప్రవేశ మార్గంలో ఏర్పాటు చేశారు. తహసిల్దార్ ల గూగుల్ సమావేశంలో వీరారెడ్డి ఇట్టి ఆదేశాలు జారీ చేయగా, ప్రతి శనివారం ఫిర్యాదుల బాక్సులోని ఫిర్యాదులను తీసుకొని ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కూడా ఫిర్యాదులను పంపనున్నట్లు, పరిష్కారం కోసం సంబంధిత శాఖల వారికి అందజేసి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఇన్చార్జి తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి చెప్పారు. ఫిర్యాదుల పెట్టే ఏర్పాటు సంతోషకరమని, బాక్స్ లో వేసిన ఫిర్యాదులకు స్పందించి చర్యలు తీసుకుంటే రైతులు, ప్రజలు అభినందిస్తారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ తెలిపారు

# చల్లూరులో శివాలయ బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

*రాజాపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవా*



రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయం 17వ, వార్షికోత్సవం, శివరాత్రి ఉత్సవములు, స్వామివారి కల్యాణోత్సవ పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. దేవాలయం ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా ఆలయంలో నిర్వాహకులు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. 25వ, తేదీన స్వస్తివాచరంతో కార్యక్రమాలకు ప్రారంభమవుతాయని 26వ తేదీ శివరాత్రి రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అన్నదానం, రాత్రి శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి, ఆలయ అర్చక స్వాములు శంకు భద్రప్ప, నిర్వాహకులు, భక్తులు, దాతలు, పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజపేటలో జైశ్రీరామ్ ఫౌండేషన్ సాయం


*రాజపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

రాజాపేట గ్రామం లో పిట్టల సొమ్మమ్మ (బంటుగూడెం)లో మృతి చెందగా కుటుంబనికి గురువారం జై శ్రీరాం ఫౌండేషన్ తరపున 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమం లో గాండ్ల నర్సింగ రావు, చెలమపల్లి లక్ష్మన్, చిగుళ్ల బిరయ్య, బెడిదే కృష్ణ, చింతం వేణు, దిడ్డి నరయ్య,బురుగు శేఖర్,సంగం మధు,కోయ మధు,గడ్డం కృష్ణ,కర్రె కనుకెయ్య కాలనీ వాసులు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజత

*ఆలేరు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన బండి ఉపేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బిజెపి జిల్లా కార్యదర్శి జలపు సురేందర్ రెడ్డి మృతుని కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు వడ్డే పెల్లి కిషన్ జిల్లా నాయకులు మాజీ పాల సెంటర్ చైర్మన్ జూకంటి రవి జిల్లా నాయకులు పిన్నింటి భాస్కర్ రెడ్డి గారు గ్రామ ఉపాధ్యక్షులు ముదిగొండ సత్యనారాయణ సీనియర్ నాయకులు చింతకింది నాగరాజు నీలా అభిలాష గుప్తా పిన్నింటి రవీందర్ రెడ్డి గ్రామ కార్యదర్శి కట్ట అమరేందర్ రెడ్డి నిమ్మాల సారయ్య జాలపు రాజిరెడ్డి నిమ్మల యాదగిరి కొండి ఆకాష్ రెడ్డి యువ మోర్చా నాయకులు చింతకింది భాస్కర్ మాటూరి భరత్ ముదిగొండ రాకేష్ పాల్గొన్నారు

# పట్టిబడిన ఇసుక ట్రాక్టర్ తో పోలీసులు

## ఇసుక అక్రమరవాణా చేస్తే చట్టపరమైన చర్యలు

*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*



అనుమతులు లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ముత్తయ్య అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని లింగగిరి వాగు నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా హుజూర్‌నగర్‌కు ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీసుస్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ యజమాని యరగొర్ల గంగరాజు పై కేసు నమోదు చేసినట్లు చెప్పారు .అనుమతి లేకుండా ఇసుక అక్రమరవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

# విద్యార్థులకు సైన్స్ విద్య పట్ల అవగాహన కల్పిస్తున్న పీవీ దుర్గాప్రసాద్

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



*హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:*

సైన్స్ విద్య లక్ష్యం శాస్త్రీయవాస్తవాలను నేర్చుకోవడమే కాదు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం కూడా అని జనవిజ్ఞాన వేదిక నాయకులు పీవీ దుర్గాప్రసాద్ అన్నారు.జాతీయసైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ వారోత్సవాలలో భాగంగా జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బూరుగడ్డ, కరక్కాయలగూడెం జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ని విద్యార్థులకు మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర పై అవగాహన కల్పించారు.సైన్స్ ప్రగతి మానవాళి అభివృద్ధికి గీటు రాయి అని సైన్స్ పై శాస్త్రీయ దకృథాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థుల కు సూచించారు.డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నలబోలు శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు,ఆర్ శ్రీనివాస్,వీరాస్వామి,మైసయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను సాధించాలి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.*



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్ రెడ్డి (ఎన్ ఎస్ ఆర్) ఆశయాలను సాధించాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో (ఎన్ఎస్ఆర్) నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, 6 వ వర్ధంతి ని నిర్వహించారు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ (ఎన్ఎస్ఆర్) అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్టులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ ఎస్ ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామం మన కుటుంబ ఆధ్వర్యంలో సమావేశం

*.మాడుగులపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త.*



మండలం లోని, పోరెడ్డి గూడెం గ్రామంలో, గురువారం నాడు మాన గ్రామం మన మన కుటుంబం. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, విలేజ్ డెవలప్ మెంట్ కమిటీ సమావేశం ను,స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయగా, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా (డీఆర్డీఓ పీడీ) జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి హాజరై.గ్రామాలలో స్త్రీ నిధి, మహిళా సంఘం, పొదుపు సంఘాల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు, గ్రామ ప్రజల కోరిక మేరకు, వివిధ శాఖల ద్వారా గ్రామానికి అవసరమయ్యే పనులను జరిగేందుకు కృషి చేస్తానని, తెలిపారు. ఈ కార్యక్రమం (డీపీఎమ్ ) అరుణ్ కుమార్, (ఏపీఓ ) నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఏపీఎం బాష పాక చంద్ర శేఖర్, స్త్రీ నిధి (ఆర్ ఎమ్) శ్రీ లేఖ, సీసీ లు నాగయ్య, స్వాగత్ రావ్, పోరెడ్డి గూడెం సంఘ బంధం అధ్యక్షురాళ్లు, మంజుల, నార్మద మొదలగు వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పి డీ శేఖర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కటిన చర్యలు

*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఫిబ్రవరి 20 :*




అక్రమంగా ఇసుకను తరలిస్తే కటిన చర్యలు తప్పవని ఎస్సై అంతిరెడ్డి అన్నారు.. ఎస్సై తెలిపిన వివరాల ప్రకాం ˊం..గు రువారం తెల్లవా రుజామున సుమారు నాలుగు గంటల సమ యంలో ఇసుకను జగ్గ య్యపేట దగ్గరలో ఉన్నటువంటి కా సరాబాద్ ఇసుక రీచ్ నుండి దొండపాడు వైపు ఇసుకను టిప్పర్ ద్వారా అక్రమంగా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి , బుగ్గమాదరం రోడ్ వద్ద తనిఖీ చేయగా ఇసుకను రవాణా చేస్తున్న టిప్పర్ పట్టుబడినట్లు తెలిపారు..ఆ టిప్పర్ ను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# రిజిస్ట్రేషన్ లేని స్టార్ హాస్పిటల్ లో వైద్య సేవలు నిలిపివేత

*నేరేడుచర్ల ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని స్టార్ హాస్పటల్ యాజమాన్యానికి గురువారం జిల్లా వైద్యాధికారి నోటీసులు జారీ చేసి కన్సల్టింగ్ రూమ్ సీజ్ చేశారు. ఇటీవలనే ప్రారంభించిన ఈ వైద్యశాలను సందర్శించి అనుమతి పత్రాలు పరిశీలించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కాకుండా వైద్య సేవలు చేయవద్దని హెచ్చరించారు.

# పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా లలిత

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఇంజమూరి లలిత నియమితులయ్యారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్అధ్యక్షురాలు సునీతరావు సూచనల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి చేతులమీదుగా ఈ మేరకు అమె నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం లలిత మాట్లాడుతూ అందరి సహకారంతో తాను పార్టీ పటిష్టత కొరకు పనిచేస్తున్నందుకు గుర్తింపుగా తనను పట్టణ మహిళ కాంగ్రెస్ పదవి రావడం హర్షనీయమన్నారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో పార్టీఅభ్యర్థుల విజయానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతో వార్డుల వారీగాకమిటిలు వేసి మున్సిపల్ ఎన్నికలకు మహిళలను సన్నద్ధం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన నల్లగొండ ఎంపి కుందూరురఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలతో పాటు పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమెను పలువురు అభినందించారు.

# హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయిన సందర్భంగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే హైదరాబాద్ అశోక్ నగర్ లైబ్రరీకి చర్చలకు రావాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సవాల్ చేశారు. గురువారం భువనగిరి పట్టణ కేంద్రంలోని వివేరా హోటల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,..బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మూడు డీఏ లను పెండింగ్ పెట్టిందని,కాంగ్రెస్ ప్రభుత్వం రెండు డీఏలను పెండింగ్ పెట్టిందని అన్నారు.ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిస్థితిలో లేదని, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ అమలు చేయడంలో విఫలమైందని, రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి చెబుతున్నట్లు రెండు లక్షల ఉద్యోగులు భర్తీ చేసే ఉంటే అశోక్ నగర్ లైబ్రరీ కి వచ్చి ఎమ్మెల్సీ ఓట్లు అడిగే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు . సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు,మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే స్థితిలో లేరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి విద్యార్థికి విద్యను అభ్యసించడానికి ఐదు లక్షల వరకు విద్య భరోసా కార్డు ను ఇంతవరకు ఇవ్వలేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదని, ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని,అదేవిధంగా కనీసం పార్టీ పదవికి రాజీనామా చేయకుండా ఎంపీ పోటీ చేసే దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణ లో దాపరించిందని ఆయన గుర్తు చేశారు.భాజపా ప్రభుత్వం ఐటి స్లాబులను పెంచి మధ్యతరగతి ప్రజలను అందుకుంటుందని .పేద ,మధ్యతరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వాలు పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం పేద కుటుంబాల కోసం రెండున్నర లక్షల నుండి 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు చేసిన ఘనత కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని ఆయన అన్నారు. నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాట మార్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ కు చిత్తశుద్ధి ఉంటే ఖాళీగా ఉన్న లెక్చరర్, ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళ విద్యార్థులకు ఇస్తానన్న స్కూటీ ఏమైందని, 2వేల ఐదు వందల మహిళాభృతి పథకం ఏమైందని,నిరుపేద కుటుంబాలకు ఉజ్వల పథకం ద్వారా 500 లకే గ్యాస్ అందిస్తుందని, కేంద్రంలో దరిద్ర రేఖకు చెందిన ప్రతి కుటుంబానికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యాన్ని అందజేస్తుందని అన్నారు. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులపై చిత్తశుద్ధి ఉంటే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. 8 వేల 350 కోట్లు డిగ్రీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు బాగి పడిందని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మండల అధ్యక్షుడు చీర్క సురేష్ రెడ్డి, పాశం భాస్కర్, అసెంబ్లీ కన్వీనర్ చందా మహేందర్ గుప్తా, ఒట్టుపల్లి శ్రీనివాస్, పడమటి జగన్మోహన్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తెలుసుకుందుకు ప్రతి ఇంటికి కలెక్టర్

బొమ్మలరామారం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలను ప్రజల మధ్య తెలుసుకోవడానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నేరుగా మీ ఇంటి దగ్గరకి జిల్లా కలెక్టర్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి దాంట్లో భాగంగా గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని యావపూర్ తండాలో ఉదయం ఆరు గంటలకే సంబంధిత అధికారులను వెంటవేసుకొని తండావాసుల సమస్యలు నేరుగా వారి ఇంటి దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకొని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు జిల్లా కలెక్టర్ హనుమంత రావు, అదనపు కలెక్టర్( స్థానికసంస్థలు ) ,జిల్లా అధికారులు మండల స్థాయి అధికారులతో ఉదయం 6.30 గంటలకు గ్రామాన్ని సందర్శించి ప్రజా సమస్యలను



నేరుగా తెలుసుకున్నారు మా గ్రామములో లారీల నుండి వీపరీతమైన దుమ్ము ధూళి వస్తున్నది రోడ్డు మంజూరీ అయ్యిందని, కాని ఇంకా పనులు మాత్రం జరగడం లేదని కలెక్టర్ దృష్టి కి తీసుకొని రాగా వెంటనే కాజీపేట నుండి తుముకుంట రోడ్ పనులు త్వరగా పూర్తి చేయాలని . ఆర్ అండ్ బి ఈఈ ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిని సునంద, అసిస్టెంట్ సివిల్ సప్లై రోజా, ఎమ్మార్వో, శ్రీనివాస్ఎం.పి.డి. రాజా త్రివిక్రమ్ మండల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేత

భువనగిరి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శ్రీశ్రీ సుదర్శనలక్ష్మీనరసింహా దివ్యస్వర్ణ విమాన గోపురమహా కుంభాభిషేక మహోత్సవానికి రావాలంటూ మంత్రి కొండాసురేఖ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ యాదగిరి లక్ష్మీనరస ింహస్వామి దేవస్థానం అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ఆశీర్వచనం చేసి స్వామివారి లడ్డు ప్రసాదమును అందజేశారు.

# మేళ్లచెరువు తిరునాళ్ల జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

మేళ్లచెరువు ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో గురువారం జరిగిన మహా శివరాత్రి, శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మహా శివరాత్రి ఈనెల 26వ తేది నుంచి మార్చి 2వ తేది వరకు ఐదు రోజుల కళ్యాణ బ్రహ్మోత్సవముల తిరునాళ్ల జాతరలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. భక్తులకు దర్శ నములు మంచిగా జరిగే విధంగా క్యూలైను ్లు, బారికేడ్లు, త్రాగునీరు, పారిశుద్ధ్యం, మల, మూత్రశాలలు, ఆలయ పరిసరాల పరిశుభ్రత, వైద్యశిబిరములు, పోలీస్ బందోబస్ ్తు, లైటింగ్ ప్రభలు, సాంస్కృతిక కార్య క్రమాలు, ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందేములు, కబడ్డీ పోటీలు, అన్న ప్రసాద వితరణ, ఆర్టీసి బస్సులు, వా హనముల పార్కింగ్‌లు, విద్యుత్ సరఫరా, వివిధ రకాల జూదాలను అరికట్టుట, మద్యం, మత్తు పానీయాలు నిషేధించుట, భక్తులకు ఎక్కడా అసౌకర్యాలు జరగకు ండా చూసే విధంగా అన్ని రకాల జాగ్రత్తలతో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.కోటి నిధులను సద్వినియోగం చేయాలని అన్నారు. రంకుల రాట్నాలు, జాయింట్ వీల్ ్స, సర్కస్‌లు, అన్నిరకాల వినోదములకు ఆలయ అనుమతి ఉండాలని, వినోదముల ను ంచి వచ్చే రాబడి దేవాలయం ఖాతాలో జమ చేయాలని కోరారు. జాతర విజయవంతం అయ్యేందుకు అందరు బాధ్యతగా పని చేయాలన్నారు. కందిబండ వద్ద, కూలిపోయిన బ్రిడ్జిల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలను పెంచేందుకు ప్రతే ్యకంగా రూ.5 లక్షలు మంజూరు చేశారు. ఈ కార్య క్రమ ంలో దేవాదా యశాఖ అసిసె ్టంట్ కమీషనర్ భాస్కర్, హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, సిఐ రజిత రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎస్ఐ పరమేష్, కోక్యా నాయక్, చింతలచెరువు గోపి, శ్రీనివ ాసరావు, అనిల్‌కుమార్, చలికంటి నరేష్, రమేష్, వెలిశాల సతీష్, డిఎంహెచ్‌వో కోటాచలం, డాక్టర్ సీ తావ ్హాలక ్ష్మి, నారా యణరెడ్డి, వెంకటయ ్య, చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొ ండారెడ్డి, లంకెల నర్సి ంహ ారెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు, పరిశ్రమల అధిక ారులు, ధ ర్మకర్తలు, జాతర కమిటిల సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు అధిక స ంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల కు సిద్ధమైన దేవాలయం

## నేటి నుంచి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు

హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి20, ప్రభాతవార్త:



హుజూర్‌నగర్ మండలం లోని వేపలసింగారం గ్రామంలో ని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి 25వ వార్షిక బ్రహ్మోత ్సవములు ఈ నెల 21 ,22 తేదీలల్లో జరపనున్నట్లు దేవాలయ ఉత్సవకమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఇందులో భాగంగా 21 న మూలమూర్తులకు, ఉత్సవమూర్తులకు పంచామృ తఅభిషేకం, విశేషఅ లంకరణ, నిత్యహోమం అనంతరం తీర్థప్రసాద పంపిణీ చేయన ు చెప్పారు. సాయంత్రం గణపతిప ూజ, నిత్యహ ోమం, విష్ణుస హస్త్రనామపారాయణం, నీ రాజనమంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ తదుపరి గీతాగోవిందం భజనబృందం హుజూర్‌నగర్ వారిచే భజనకార్యక్రమం నిర్వహించున్నట్లు తెలిపారు. 22న స్వామివారి కళ్యాణ మహోత్సవము తదుపరి మహాపూరా ్ణహుతి, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం గణపతిప ూజ, ధ్వ జారోహణం, రాత్రి శ్రీవారిఅమ్మవార్ల గరుడసేవ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పవళింపుసేవ జరపనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని యాజ్ఞికులు నరగిరినాధుని రంగభట ్టాచార్యులు, దేవస్థానఅర్చకులు కొంకపాక భానుప్రకాష్‌శర్మ ,మహేష్ కుమారశర్మ ల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల సంధర్భంగా భక్తులకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

# అధిక సాంద్రత సాగు పద్ధతిలో అధిక లాభాలు పొందవచ్చు

త్రిపురారం. ప్రభాతవార్త:



రైతులు ఆయకట్టేతర మెట్ట ప్రాంతాల్లో సాగు చేసి పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసి అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మండలంలోని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో వ్యవసా య, జౌళీ చేనేత, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖల శాఖల సహకారంతో ఏర్పాటు చేసిన హెచ్ డి పి ఎస్ జిల్లాస్థాయి పత్తి వర్క్ షాప్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు పత్తి సాగులో మూస పద్ధతులను విడనాడి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని తక్కువ పెట్టుబడి, శ్రమతో అధిక ఫలసాయం పొందేలా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు కృషి చేయాలన్నారు. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని ముఖ్యంగా నల్గొండ జిల్లాలో రైతులు కేవలం వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా నూతన వంగడాలతో పత్తి సాగును చేపట్టి శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారుల సూచనతో అంతర్, మిశ్రమ పంటలతో కూడా లాభ సాటి పద్ధతులు పాటించాలన్నారు. జిల్లాలోని మిర్యాలగూడ ప్రాంతంలో ఉన్న అధిక రైస్ పరిశ్రమల ద్వారా ఆసియా, వియత్నాం ప్రాంతాలకు బియ్యం ఎగుమతి చేస్తున్నప్పటికీ జౌళి పరిశ్రమ పటిష్ఠతలో భాగంగా వాతావరణ పరిస్థితుల కనుగుణంగా అధిక దిగుబడి వచ్చే పత్తి వంగడాలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు రైతులకు తగు సూచనలు చేసి మేలు రకం పద్ధతులను అవలంబించేలా చూడాలన్నారు. ఒక ఎకరం వ్యవసాయం సాగులో వచ్చే ఆదాయం కంటే ఒక ఎకరా పత్తి నాటడం వల్ల వచ్చే ఫల సహాయాన్ని రైతులకు వివరించాలన్నారు. తనకు స్వతహాగా వ్యవసాయంపై అవగాహన ఉందని అందులో భాగంగానే సాగును ప్రోత్సహించేందుకు శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి చేయడంతోపాటు ఉదయ సముద్రం ద్వారా 50 వేల ఎకరాలకు సాగును అందించే లక్ష్యంతో పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వరి సాగుకు తాను వ్యతిరేకం కాదని, రైతులు ప్రత్యామ్నాయంగా పత్తి తో పాటు ఉద్యానవన పంటలను సాగు చేసేలా అధికారులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైంటిస్ట్ హెడ్ హెచ్ ఆర్ ఎస్ డాక్టర్ కిరణ్ కుమార్, ఏ ఆర్ ఎస్ అధిపతి డాక్టర్ ఎన్. లింగయ్య కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్ శ్రీనివాసరావు, శాస్త్రవేత్త రాములమ్మ, వివిధ వ్యవసాయ డివిజన్ల సహాయ సంచాలకులు వెంకట రవీందర్, దేవ్ సింగ్, తహసీల్దార్ గాజుల ప్రమీల ఏవోలు, ఏఈఓ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.